



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


కోహ్లి విరాట్ రూపం..
తొలి వన్డేలో
భారత్ విజయం

వన్డే రారాజు..
రికార్డుల 'కింగ్'

13

## బలహీనపడిన 'దిత్వా'



- వాయుగుండంగా మరింత క్షీణించే అవకాశం
- నేడు తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు
- కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన


దిత్వాను ఎదుర్కొనేందుకు..

## సర్వసన్నద్ధంగా ఉండాలి

- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత
- కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలి
- ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలి

3

# ప్రజల్లో ఉంటేనే రాణింపు



- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలి..
- డిసెంబర్ క్యాలెండర్‌ను దిగ్విజయం చేయండి
- పార్టీ నేతలకు జాతీయాధ్యక్షుడు చంద్రబాబు పిలుపు
- మంత్రులు, ఎంపీలు, పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్




## పదండి.. స్కైవాక్‌కు!

- పర్యాటక అద్భుతానికి వేదిక.. విశాఖ
- నేడు స్కై వాక్ గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం
- ఒకే ప్రదేశం నుంచి మూడు అద్భుతాలు చూసే ఛాన్స్
- టూరిజం అభివృద్ధిపై కూటమి ప్రత్యేక దృష్టి

- వివరాలు 4లో...

## టీచరమ్మా.. మీ బోధనా విధానం భేష్

- ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి మంత్రి లోకేష్ అభినందనలు




అమరావతి (చైతన్యరథం): పిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెంపొందిస్తూ పాఠాలు నేర్పుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. విశాఖ జిల్లా, పెందుర్తి మండలం, పినగాడి మండల ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ పల్టాసింగి అలివేలి మంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పుతున్న తీరు చాలా బాగుంది. Learning made easy with Activities టీచింగ్ విధానంతో చదువు పట్ల పిల్లలు ఆసక్తి కనబరిచేలా విధులు నిర్వర్తిస్తున్న టీచర్‌కి అభినందనలు. Unique innovative Teaching methods, No Bag Day Activities, Word Building, FLN Based Learning వంటి అంశాలను పిల్లలకు బోధిస్తూ.. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న టీచర్ పల్టాసింగి అలివేలి మంగ కృషి ప్రశంసనీయమని మంత్రి లోకేష్ అభినందించారు.

ఇచ్చిన హామీలే కాదు..

## అదనపు హామీలూ అమలు చేశాం



- 17 నెలల్లోనే మాట నిలబెట్టుకున్న కూటమి సర్కారు
- ప్రోత్సాహకాలు ఇవ్వకుంటే పెట్టుబడులు వస్తాయా?
- భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై జగన్ వాదన బొత్సకు గుర్తు లేదా?
- భూములివ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టింది జగన్ కాదా?
- ప్రజలు ఛీకొడుతున్నా.. మీకు బుద్ధిరావడం లేదు
- వైసీపీ నేతల తీరుపై మంత్రి డోలా ఆగ్రహం

2

కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై..

## పార్లమెంట్‌లో చర్చ జరగాలి



- ఏపీలోనూ సర్ చేపట్టాలి
- అఖిలపక్ష భేటీ అనంతరం మీడియాతో టీడీపీపీ నేత లావు

5

## ఉద్భవ్-2025కు సన్నద్ధం

- ఆతిథ్యానికి శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్న ఏపీ సర్కారు
- ఏర్పాట్లు పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి
- నిర్వహణ కమిటీలతో సమీక్ష, కీలక ఆదేశాలు జారీ
- ఉద్భవ్-2025 ప్రోమో విడుదల

4

వైద్యుడి నిర్లక్ష్యంపై

## వైద్య మంత్రి ఆగ్రహం

- సర్జికల్ బ్లేడును వదిలేసి.. కుట్లేసేశారు
- విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి సస్పెన్షన్
- స్టాఫ్ నర్సుకూ తప్పని పనిష్మెంట్

5

# ప్రజల్లో ఉంటేనే రాణింపు

- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలి..
- డిసెంబర్ క్యాలెండర్‌ను దిగ్విజయం చేయండి
- పార్టీ నేతలకు జాతీయాధ్యక్షుడు చంద్రబాబు పిలుపు
- మంత్రులు, ఎంపీలు, పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్



అమరావతి (చైతన్య రథం): 'పేదల సేవలో' కార్యక్రమానికి నేతలంతా హాజరై మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలుగు దేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతలకు పిలుపునిచ్చారు. టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం చంద్రబాబు.. 'పేదల సేవలో' కార్యక్రమంలో నేతలంతా పాల్గొనాలని సూచించారు. "నిరంతరం ప్రజల్లో ఉంటేనే మంచి నేతలుగా రాణిస్తారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలి. పింఛన్ల పంపిణీని నేతలందరూ 'పేదల సేవగా' భావించాలి" అని పిలుపునిస్తూనే.. ఈ కార్యక్రమంలో నేతల భాగస్వామ్యం 25 వేలకు చేరిందని చంద్రబాబు వెల్లడించారు. టెలికాన్ఫరెన్స్‌లో నేతలకు దిశానిర్దేశం చేస్తూ.. "పార్టీ కార్యక్రమాలకు సంబంధించి డిసెంబర్ నెల క్యాలెండర్ రూపొందించాం. ప్రతినెలా 1న ఎలాంటి ఆటంకమూ లేకుండా పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. కేటగిరీలవారీగా రూ.4 వేలనుంచి 15 వేల వరకూ పింఛను మొత్తాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నాం. వృద్ధాప్య పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.48 వేలచొప్పున, డయాలసిస్ రోగులకు ఏడాదికి రూ.1.20 లక్షల చొప్పున అందుతోంది. పూర్తిగా మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులకు రూ.1.8 లక్షల చొప్పున ఏడాదికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందటం లేదు. కేవలం పెన్షన్ల కోసమే ఇప్పటి వరకు రూ.50,763 కోట్లు ఖర్చు పెట్టాం. దేశంలోనే ఇది అతిపెద్ద డీబీటీ కార్యక్రమం. ప్రజలకు సంతృప్తినిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో 17 నెలలుగా నేను స్వయంగా పాల్గొని పెన్షన్ అందిస్తున్నా. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించి చెబితే కూటమిని కాదని పక్క పార్టీలకు ప్రజలు ఓటు వేయరు" అని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ.. "పొలిటికల్ గవర్నెన్స్ అన్నది కూటమి ప్రభుత్వ విధానం. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతోపాటు ప్రజలతో నేతలు మమేకం కావాలి. కార్యకర్తల మనోభీష్టం మేరకే నాయకత్వం ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. 12 లక్షలమంది కుటుంబ సాధికార సారథులు, 46 వేల బూత్, 8 వేలమందితో కూడిన యూనిట్ వ్యవస్థల మనకు ఉంది. వీరంతా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీయే సర్వస్వంగా కార్యకర్తలు ఆస్తులు, ప్రాణత్యాగాలు చేశారు. పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తున్నాం అందరితో సమన్వయం చేసుకుని పార్టీ శ్రేణులు ప్రజల్లోనే ఉండాలి. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల్లో వర్క్‌షాపుల ద్వారా రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 5న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లోనూ పార్టీ నాయకత్వం, కార్యకర్తలు హాజరు కావాలి. త్వరలోనే ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఉమ్మడి కుటుంబాలకు మరింత లబ్ది చేకూర్చే విధానం అమలు చేస్తాం. కొన్నిచోట్ల అనర్హులకు పింఛన్లు అందుతున్నాయి. అర్హులకు ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యాయం జరగదు. పార్టీలకు అతీతంగా ఎవరు అర్హులున్నా పెన్షన్లు పథకాలు అందిస్తాం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. "గత పాలకుల విధ్వంసంతో రాష్ట్రానికి చాలా ఇబ్బందులు వచ్చాయి. రాజకీయ కక్షతో నీరుచెట్టు, ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను కూడా నిలిపేశారు. కేంద్రంతో మాట్లాడి ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించిన బిల్లులను మంజూరు చేయించాం. ఇళ్ల పథకంలోనూ గత పాలకులు నిధులు దారి మళ్లించారు. ఉగాదినాటికి మరో 5 లక్షల ఇళ్లను ప్రజలకు అందిస్తాం. ప్రతీ అర్హుడైన పేదవాడికీ సొంత ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల విధ్వంసంపై ప్రజల్లో ఇంకా చర్చ జరగాలి. రేపటి పింఛను పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి" అని పార్టీ జాతీయాధ్యక్షుడు, సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఇచ్చిన హామీలే కాదు..

## అదనపు హామీలూ అమలు చేశాం



- 17 నెలల్లోనే మాట నిలబెట్టుకున్న కూటమి సర్కారు
- ప్రోత్సాహకాలు ఇవ్వకుంటే పెట్టుబడులు వస్తాయా?
- భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై జగన్ వాదన బొత్సకు గుర్తు లేదా?
- భూములివ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టింది జగన్ కాదా?
- ప్రజలు ఛీకొడుతున్నా.. మీకు బుద్ధిరావడం లేదు
- వైసీపీ నేతల తీరుపై మంత్రి డోలా ఆగ్రహం

అమరావతి (చైతన్య రథం): ప్రజలకిచ్చిన హామీలతోపాటు అదనపు హామీలూ 17 నెలల్లోనే అమలు చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.... రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు కట్టబెడుతున్నారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ మాట్లాడడం.. గురివింద సామెతను గుర్తు చేస్తోందని ఎద్దేవా చేశారు. "జగన్‌లా మేము భూదోపిడీకి పాల్పడడం లేదు. పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం తప్పా? రాయితీలిస్తేనే కదా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి లభించేది. భోగాపురం ఎయిర్‌పోర్టు వైసీపీ ఘనత అని బొత్స వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. విశాఖకు 40 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్ట్ ఎందుకని ఆనాడు జగన్ వ్యతిరేకించడం బొత్స విస్మరించారా? భూములు ఇవ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్‌పోర్టుకు జగన్ చేసిందేమీ లేదు" అని మంత్రి డోలా ధ్వజమెత్తారు. "రైతు భరోసా ఏడాదికి రూ.12,500 ఇస్తానని చెప్పి కేవలం రూ.7500 ఇచ్చి రైతులను వంచించింది జగన్ కాదా? ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.20 వేలు అందిస్తోంది కూటమి ప్రభుత్వం. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నదాతల బాధలు వర్ణనాతీతం. నేడు కూటమి పాలనలో రైతుకు విత్తనంనుంచి విక్రయం వరకు ప్రతి దశలో అండగా ఉంటున్నాం. జగన్‌లా ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి ప్రజలను మోసం చేయలేదు. రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. వైసీపీ నేతల అబద్ధాలు, అసత్యాల్ని ప్రజలు ఛీత్కరించుకుంటున్నా వారి తీరు మారలేదని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు.

## ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచిత సివిల్స్ కోచింగ్

### ముగిసిన ప్రవేశ పరీక్ష



అమరావతి (చైతన్య రథం):
యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు డా బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ కోసం మొత్తం 6,361మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షల్లో మెరిట్ సాధించిన అభ్యర్థులకు విశాఖ, విజయవాడ, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో (10.12.2025నుంచి 10.04.2026 వరకు) 4 నెలలపాటు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో యూపీఎస్సీ ప్రిలిమ్స్‌కి శిక్షణ అందించనున్నారు.



చైతన్యరథం

# బలహీనపడిన దిత్వా



## వాయుగుండంగా మరింత క్షీణించే అవకాశం - నేడు తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు

### - కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అతి తీవ్ర తుపాను 'దిత్వా' తీవ్ర వాయుగుండంగా మారి బలహీనపడింది. సోమవారం ఉదయానికి వాయుగుండంగా మారి పూర్తిగా బలహీనపడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఆదివారం రాత్రి తెలిపారు. తపాను 6 గంటల పాటు గంటకు కేవలం 5 కి.మీ. వేగంతో నిదానంగా కదలడంతో దాని తీవ్రత గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ సోమవారం దక్షిణ కోస్తా తీరంలో గంటకు 45 నుంచి 65 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. లోతట్టు ప్రాంతాలు, నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచారు.

సోమవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు.. బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

దిత్వా తుఫాన్ ప్రభావంతో చీరాలలోని పలు బీచ్‌లు మూసివేశారు. డిసెంబర్ 2 వరకు సముద్ర స్నానాలను తాత్కాలికంగా నిషేధించారు. బాపట్ల జిల్లాకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. వాడరేవు, రామాపురం, కటారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం బీచ్‌ల వద్ద ఆంక్షలు విధించారు. చీరాల బీచ్‌లకు పర్యాటకులు రావొద్దని అధికారులు సూచించారు.

**హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత**

దిత్వా తుపాను నేపథ్యంలో కృష్ణా జిల్లా దివిసీమలోని హంసలదీవి బీచ్ గేట్లు రెండు రోజులపాటు మూసివేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ సాయి తెలిపారు. పాలకాయ తిప్ప సముద్రపు కరకట్ట వద్ద ఉన్న బీచ్ గేట్లను మూసివేస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చు పర్యాటకులు ఈ విషయాన్ని గమనించి హంసలదీవి బీచ్ వద్దకు రావద్దని సూచించారు.

---

**దిత్వాను ఎదుర్కొనేందుకు..**

# సర్వ సన్నద్ధంగా ఉండాలి

- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత
- కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలి
- ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలి



అమరావతి (చైతన్యరథం): దిత్వా తుపాను ముంచుకొస్తున్నందున అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోంమంత్రి అనిత ఆదేశించారు. దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో హోంమంత్రి అనిత ఆదివారం సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ రెండు రోజుల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి ప్రజలకు తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హోంమంత్రి స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్ల కొమ్మలు, హోర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు.

కాగా ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు హోంమంత్రికి జిల్లా కలెక్టర్లు నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు.

---

# విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): దిత్వా తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్‌శాఖ అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అప్రమత్తం చేశారు. తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ విద్యుత్ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అంతేగాకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని అధికారులను ఆదేశించారు.

---

# సీఎం చంద్రబాబు అనుభవం.. రాష్ట్రానికి వరం

- దిత్వా తుపాను నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- నెల్లూరుకు ముంపు సమస్య లేకుండా డ్రైన్ పనులు
- నగర పర్యటనలో పురపాలక మంత్రి నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్ధ పాలనతో రాష్ట్ర రూపురేఖలు మారుతున్నాయన్నారు. నెల్లూరులో వర్షంలోనే ఆదివారం మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేపట్టారు. దిత్వా తుపాను హెచ్చరికల నేపథ్యంలో వర్షాలు వల్ల ఎలాంటి ఇబ్బందులు వచ్చినా స్థానిక టీడీపీ నేతలు దృష్టికి తీసుకువస్తే తక్షణమే సాయం అందజేస్తామని ప్రజలకు మంత్రి భరోసా ఇచ్చారు. ముందుగా 13వ డివిజన్ ప్రణతి అపార్ట్మెంట్ వద్ద సైడ్ కాలువలను మంత్రి పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 8వ డివిజన్ రెబల వారి వీధిలోని పార్కుల ఆధునీకరణ పనులను పరిశీలించారు. పార్కులో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ జిమ్‌లను పరిశీలించి పలు మార్పులు చెయ్యాలని సూచించారు. స్థానికుల అభ్యర్థన మేరకు పార్కు సమీపంలో సైడ్ డ్రెయిన్ ఏర్పాటుకు మంత్రి నారాయణ ఆమోదం తెలిపారు. తదనంతరం ఆత్మకూరు బస్టాండ్ అండర్ పాస్ వద్ద రోడ్డు పనులను పరిశీలించారు..నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరువాత సిరి థియేటర్ వద్ద జరుగుతున్న కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ ముందున్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెనుక వైపునకు మార్చాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా అమరావతి హోటల్ సందులో నిర్మిస్తున్న సైడ్ డ్రెయిన్ సిమెంట్ రోడ్డు పనులను కూడా మంత్రి పరిశీలించారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తమ ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ దిత్వా తుఫాన్ నేపథ్యంలో నెల్లూరులోని పలు ప్రాంతాల్లో పర్యటించామన్నారు. డ్రైన్లలో సిల్టు తీయటం వల్ల నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిలువలేదని తెలిపారు. పనులన్నీ పూర్తయితే నెల్లూరుకు ముంపు సమస్య తీరిపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలపై దృష్టిపెట్టమని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలియజేశారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో రూ.150 కోట్లతో కాలువల పూడికతీత పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం ప్రజాకంటక పాలన సాగించిందని దుయ్యబట్టారు. ప్రజావసరాలను గాలికి వొదిలేసిందని మండిపడ్డారు. మా పై కోపంతో వాళ్ళు ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నారన్నారు. ప్రజలు కాస్త ఓపిక పడితే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంత్రి నారాయణ సిటీలోని పలు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు నగరంలో ఎక్కడ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మంత్రి నారాయణ ప్రజలను అప్రమత్తం చేశారని తెలిపారు. మంత్రి నారాయణ చేసిన అభివృద్ధితో నగరంలో చుక్క వర్షపునీరు నిలవడం లేదని చెప్పారు. నెల్లూరు అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి స్థానిక ఎమ్మెల్యే కావడం మన అందరి అదృష్టమని రూప్ కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, కోదండరామస్వామి ఆలయ చైర్మన్ సిరి శ్రీనివాసులు, సిటీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# పదండి.. స్కైవాక్‌కు!

- పర్యాటక అద్భుతానికి వేదిక.. విశాఖ
- నేడు స్కై వాక్ గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం
- ఒకే ప్రదేశంనుంచి మూడు అద్భుతాలు చూసే ఛాన్స్
- టూరిజం అభివృద్ధిపై కూటమి ప్రత్యేక దృష్టి

సముద్రాన్ని వీక్షిస్తూ సేదతీరాలని ఎవ్వరికుండదు. వీకెండ్‌లోనో.. సాయంసంధ్యలోనో అలా బయటికెళ్లి ప్రశాంతంగా బీచ్‌ను చూస్తూ ఎంజాయ్ చేయడం ప్రతి ఒక్కరికీ ఆనందమే. విశాఖలో ఉన్న కైలాసగిరిపై నిల్చొని సముద్రపు అందాలను వీక్షించడమైతే మరో మరపురాని అనుభూతి. కానీ సముద్రానికి వందల మీటర్ల ఎత్తులో గాజు వంతెనపై నిల్చొని కడలి అందాలను కనులారా వీక్షిస్తే అదో అనుభూతి. అలాంటి అనుభూతిని ప్రజలకు, పర్యాటకులకు కూటమి ప్రభుత్వం అందించనుంది. పర్యాటకరంగాన్ని బలోపేతం చేస్తున్న ప్రభుత్వం... విశాఖను గ్లోబల్ సిటీగా అభివృద్ధి పరుస్తూనే పర్యాటక ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రస్తుతం విశాఖపట్నంలో సిద్ధమైన స్కై వాక్ గ్లాస్ బ్రిడ్జ్‌పై ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్లాస్ బ్రిడ్జి సోమవారం ప్రారంభం కానుంది. ఇక రాష్ట్ర ప్రజలకు, పర్యాటకులను సాగర తీరాన సంతోషకర క్షణాలు ఎన్నో!

మైమరచిపోయే అనుభూతికి విశాఖ మరోసారి వేదిక అవుతున్నట్టే. పర్యాటకులను కనువిందు చేసేలా కూటమి ప్రభుత్వం దేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్‌ను విశాఖలోని కైలాసగిరిపై నిర్మించింది. ఆ బ్రిడ్జ్‌పై నడిచే ప్రతిక్షణం ఒక కొత్త మధురానుభూతికి గురవుతాం. ఈ వంతెనను కేవలం ఆకర్షణకోసం మాత్రమే కాకుండా.. అందాన్ని మించిన డిజైన్‌తో నిర్మించారు. జర్మనీనుండి దిగుమతి చేసిన మల్టీ లేయర్ టెంపర్డ్ లామినేటెడ్ గ్లాస్‌ను ఈ బ్రిడ్జ్‌కు ఉపయోగించారు. ఒక్కో గాజు లేయర్‌కు.. 100 మందికంటే ఎక్కువ బరువును భరించే సామర్థ్యం కలిగి ఉంది. 40 టన్నుల స్టీల్ నిర్మాణంతో సముద్రానికి 862 అడుగుల ఎత్తు గిరిమీద నిర్మించారు. సముద్రపు గాలులకు తట్టుకునే వైబ్రేషన్ కంట్రోల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్‌నుంచి మూడు అద్భుతాలు ఒకేసారి వీక్షించవచ్చు. బంగళాఖాతం, విశాఖ నగర అందాలు, ఈస్ట్రన్ ఘాట్స్‌ను ఒకే ప్రదేశం నుంచి చూడొచ్చు.

## అసలేంటీ.. స్కై వాక్ గ్లాస్ బ్రిడ్జ్?

కైలాసగిరిలో మొత్తం భారతదేశంలోనే అతి పొడవైన 50 మీటర్ల కాంటిలీవర్ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దాదాపు రూ.7 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌లో భాగంగా 150 మీటర్ల పొడవైన రెండు జిప్-లైన్‌లు, స్కై-సైక్లింగ్ ట్రాక్‌లు కూడా ఉన్నాయి. ఇవి అడ్వెంచర్ ప్రియులకు అదనపు ఆకర్షణలుగా నిలుస్తాయి. ఈ బ్రిడ్జ్ ఒకేసారి 40 మందిని మోయగలదు. ఈ బ్రిడ్జ్‌పై నడవడం ఉత్తేజకరమైన అనుభవాన్నిస్తుంది. నవంబర్ 18, 2024 నుంచి ప్రారంభమైన గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం ఏడాదిలోనే పూర్తి చేసుకుంది. ఇది విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) ఆర్జే అడ్వెంచర్స్‌తో కలిసి పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో (పీపీపీ) అభివృద్ధి చేశారు. ఈ బ్రిడ్జ్ ప్రస్తుతం కేరళలోని వాగమన్ గ్లాస్ బ్రిడ్జ్ (40 మీటర్లు) రికార్డును అధిగమించనుంది.

## విశాఖ టూరిజం అభివృద్ధికి చంద్రబాబు కృషి

విశాఖపట్నంలో అత్యంత ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన కైలాసగిరి అభివృద్ధి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగింది. ఇక్కడ ఉన్న శివ పార్వతుల విగ్రహం, రోప్‌వే, బొమ్మరైలు వంటివి నిర్మించబడ్డాయి. ఈ పనులన్నీ విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎండీఏ) ఆధ్వర్యంలో జరిగాయి. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రుషికొండ బీచ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు. ఇక్కడ పర్యాటకుల కోసం రిసార్టులు, రెస్టారెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పించి, దీనిని ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చారు. విశాఖ పర్యాటకానికి ప్రధాన ఆకర్షణగా ఉన్న బీచ్ రోడ్డును, ముఖ్యంగా భీమిలీ వైపు విస్తరించడానికి, అభివృద్ధి చేయడానికి చంద్రబాబు కృషి చేశారు. ఈ రోడ్డువెంట పర్యాటకులను ఆకట్టుకునేలా పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు అలాగే ఇతర సౌకర్యాలు కల్పించారు. బీచ్ రోడ్డువెంట లైటింగ్ ఏర్పాటు, పార్కులు వంటివి ఏర్పాటు చేయించారు. విశాఖను "సిటీ ఆఫ్ డెస్టినీ"గా ప్రచారం చేయడానికి ఈ అభివృద్ధి ఎంతగానో తోడ్పడ్డాయి. ఎర్రమట్టి దిబ్బలువంటి భౌగోళిక వారసత్వ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నారు. 2014 తర్వాత.. ఈ దిబ్బలకు మరింత ప్రాముఖ్యత లభించి పర్యాటకుల రాక పెరిగింది.

## గత ప్రభుత్వంలో పర్యాటక రంగం నిర్లక్ష్యం

వైసీపీ హయాంలో టూరిజం రంగం నిర్వీర్యమైంది. రుషికొండపై పర్యాటక రంగానికి చెందిన 60 రూములను ధ్వంసం చేశారు. రోజుకు రూ.2 లక్షలు, నెలకు రూ.60 లక్షల ఆదాయం వచ్చే రుషికొండ టూరిజం కేంద్రాన్ని జగన్ తన స్వార్థం కోసం ధ్వంసం చేశాడు. రూ.500 కోట్లతో తాను నివాసం ఉండేందుకు నిర్మించుకున్న భవనాలు నేడు దేనికి ఉపయోగించుకోవాలో కూడా తెలియన్నంత నిరుపయోగంగా తయారయ్యాయి. విశాఖ బీచ్‌ను నిర్వీర్యం చేశాడు. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికెట్ రాకుండా రద్దయ్యేలా బీచ్ నిర్వహణను నిర్లక్ష్యం చేశాడు.

## టూరిజం రంగంలో రూ.18 వేల కోట్ల ఒప్పందాలు

విశాఖ సీఐఐ సమ్మిట్‌లో ఒక్క పర్యాటక రంగంలోనే రూ.18 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. తద్వారా 97 వేల ఉద్యోగాలు టూరిజం రంగంలో రాష్ట్ర యువతకు రాబోతున్నాయి. అలాగే కేంద్రానికి చెందిన సాస్కీ, ప్రసాద్ స్కీమ్‌ల ద్వారా రూ.441 కోట్లతో సూర్యలంక, సింహాచలం, అహోబిలం, అన్నవరం, అఖండ గోదావరివంటి ప్రదేశాల్లో చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రిస్టార్టులను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. విజయవాడ -శ్రీశైలం మధ్య సీ ప్లేన్‌కూ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్ర బడ్జెట్‌లో రూ.800 కోట్లు పర్యాటక శాఖకు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టారు. భారతదేశంలోనే పర్యాటకులను ఆకర్షించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ను మొదటిస్థానంలో నిలిపేవిధంగా టూరిజం శాఖ కృషి చేస్తోంది.

# ఇప్పుడు బీసీలు గుర్తొచ్చారా?

- జగన్‌పై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్
- టీడీపీతోనే కురబలకు మేలు
- ఘనంగా గుంటూరు జిల్లా కురుబ సామాజిక నూతన కమిటీ ప్రమాణస్వీకారం




గుంటూరు (చైతన్యరథం) : అధికారంలో ఉన్న అయిదేళ్లు జగన్ రెడ్డికి బలహీన వర్గాలు గుర్తుకు రాలేదని, అవినీతి, అక్రమాల్లో పార్టీ నాయకులు కూరుకుపోయినప్పుడు బీసీలు గుర్తుకొస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీలపై తప్పుడు కేసులు బనాయించి, జైల్లో బంధించిన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. తమది బీసీల ప్రభుత్వమని, వెనుకబడిన తరగతులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. గుంటూరు నగరంలోని ఓ కన్వెన్షన్ సెంటర్ లో గుంటూరు జిల్లా కురుబ సామాజిక జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆదివారం మంత్రి సవిత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పెళ్లికి వెళ్లినా... కోర్టులకు వెళ్లినా... రప్పా..రప్పా అంటూ ప్లెక్సీలు ప్రదర్శిస్తూ ప్రజలను వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా రావని మంత్రి సవిత స్పష్టంచేశారు. అంతకుముందు నగరంలోని జిన్నా టవర్ నుంచి శ్రీ స్వేర్ ఫంక్షన్ హాల్ వరకూ జరిగిన ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. మార్గమధ్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు అన్ని విధాల మేలు జరుగుతోందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు-1 ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, కురుబ సామాజిక వర్గ ప్రతినిధులు తట్టి అర్జునరావు, సూర్యనారాయణ మాస్టారు, కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, పి.లక్ష్మి, బి .యాదగిరి, దన్నే అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉద్భవ్-2025కు సన్నద్ధం

- ఆతిథ్యానికి శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్న ఏపీ సర్కారు
- ఏర్పాట్లు పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి
- నిర్వహణ కమిటీలతో సమీక్ష, కీలక ఆదేశాలు జారీ
- ఉద్భవ్-2025 ప్రోమో విడుదల



నిర్వహణ కమిటీలకు కీలక ఆదేశాలు

విజయవాడ (చైతన్య రథం): ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ జాతీయ సాంస్కృతిక, సాహిత్య కళా ఉత్సవ్.. ఉద్భవ్ 2025కు ఆతిథ్యమిచ్చేందుకు ఏపీ సర్కారు శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 3నుంచి 5వరకు జరగనున్న పోటీలకు వేదికైన గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఏర్పాట్లను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి వి మల్లికార్జున నాయక్, ఏపీటీడబ్ల్యుఆర్ఈఐఎస్ (గురుకులం) కార్యదర్శి గౌతమితో కలిసి పరిశీలించారు. ప్రారంభ, ముగింపు వేడుకలు జరిగే వేదికల పనులతోపాటు పోటీలు జరిగే ఆడిటోరియంలు, విద్యార్థులకు వసతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేదికలను పరిశీలించిన అనంతరం కేఎల్ యూనివర్సిటీ ప్రాగంణంలోని జాస్మిన్ ఆడిటోరియంలో విద్యార్థులు, అధికారులకు కల్పించే వసతి, రవాణా, పోటీల నిర్వహణ, ప్రోటోకాల్, మీడియా కమిటీలతో చర్చించి ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్భవ్-2025లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలనుంచి విద్యార్థులు, అధికారులు వస్తున్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని కమిటీలు పూర్తి సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

**ఉద్భవ్-2025 ప్రోమో విడుదల**

సమీక్షా సమావేశం అనంతరం ఉద్భవ్-2025కి సంబంధించిన ప్రోమోను మల్లికార్జున నాయక్ విడుదల చేశారు. భారతీయ కళావైవిధ్యం, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థుల నైపుణ్యాలను తెలియజేస్తూ.. ఉద్భవ్-2025 పోటీల ప్రాముఖ్యతను తెలియజెప్పేలా ప్రోమో ఉందని కొనియాడారు. సమావేశంలో నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ కుమది కష్వాహా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సినిమా, పర్యాటక రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- నేడు, రేపు ముంబయిలో 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో పాల్గొననున్న మంత్రి
- ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానించనున్న మంత్రి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా "ది ఏఐ ఎరా - బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్" థీమ్ తో డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో జరగనున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ - 2025' లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్ నుండి బయలుదేరారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ)సభ్యులు, దేశ విదేశాలకు చెందిన మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగ ప్రముఖులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌లో ఏపీలో సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ' గురించి మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు మరియు పోస్ట్-ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపి పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నారు. అంతేగాక పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, రాయితీలను వివరించి వారికి భరోసా కల్పించనున్నారు. సినిమాల ద్వారా పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో మంత్రి దుర్గేష్ తెలియజేయనున్నారు. ఏపీలోని చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను వెండితెరపై చూపించడం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవచ్చని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భారతీయ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని 100 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో ఏపీ తన వంతు సహకారం అందిస్తుందని, రాష్ట్రాన్ని సృజనాత్మక రంగానికి కేంద్రంగా మారుస్తూ 'ఆంధ్రా వ్యాలీ' గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సర్జికల్ బ్లేడును వదిలేసి.. కుట్లేసేశారు!

- వైద్యుడి నిర్లక్ష్యంపై వైద్య మంత్రి ఆగ్రహం
- విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి సస్పెన్షన్
- స్టాఫ్ నర్సుకూ తప్పని పనిష్మెంట్




విజయవాడ (చైతన్య రథం): కాకినాడ జిల్లా తునిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓ యువకుడికి శస్త్రచికిత్స సమయంలో సర్జికల్ బ్లేడును లోపలేపెట్టి కుట్లేసిన ఘటనలో ఆర్థోపెడిక్ వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు సస్పెండ్ ఉత్తర్వులు జారీచేశారు. ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స ద్వారా స్టీలురాడ్డు వేయించుకోగా... నొప్పి ఎక్కువగా ఉందని రావడంతో వైద్యుడు సత్యసాగర్.. స్క్రూను నవంబరు 27న తొలగించారు. అయితే శస్త్రచికిత్స సమయంలో ఉపయోగించిన సర్జికల్ బ్లేడును అలాగే లోపలేఉంచి కుట్లు వేసేశారు. యువకుడికి మళ్లీ నొప్పి ఎక్కువైంది. దీంతో పరీక్షలలో భాగంగా ఎక్స్-రే తీయడంతో.. బ్లేడ్ లోపలే ఉన్నట్లు తేలింది. విధి నిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరించిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర బాబును ఆదేశించారు. ఈమేరకు ఆయన విచారణ జరిపించారు. ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదు. జిల్లా అధికారి ద్వారా మరింత లోతుగా విచారణ చేయించారు. తద్వారా వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతి శస్త్రచికిత్స సమయంలో బాధ్యతారహితంగా వ్యవహరించినట్లు తేలింది.

**అలక్ష్యాన్ని సహించేది లేదు: మంత్రి సత్యకుమార్**

నివేదిక అనుసరించి మంత్రి సత్యకుమార్ యాదవ్ జారీచేసిన ఆదేశాల మేరకు డీఎస్‌హెచ్ చక్రధరబాబు ఆర్థో వైద్యుడు, స్టాఫ్ నర్సును సస్పెండ్ చేస్తూ ఆదివారం ఆదేశాలిచ్చారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించకుంటే కఠిన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

### కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై..

## పార్లమెంట్‌లో చర్చ జరగాలి

- ఏపీలోనూ సర్ చేపట్టాలి
- అఖిలపక్ష భేటీ అనంతరం మీడియాతో టీడీపీపీ నేత లావు



న్యూఢిల్లీ (చైతన్యరథం): కృష్ణా నదీ జలాల వినియోగం.. నీటి కేటాయింపుల్లో స్పష్టతపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కేంద్రాన్ని కోరినట్లు టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. ఆదివారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు అధ్యక్షత అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి లేవనెత్తిన అంశాలను విలేకర్లకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరించారు. పార్లమెంట్‌లో ఏడు అంశాలపై చర్చించాలని కోరామన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్..ఎస్ఐఆర్)ను స్వాగతిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సత్వరమే సర్ ప్రక్రియను ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.

ఆధార్ తరహాలో.. ఓటర్ కార్డును సైతం పకడ్బందీగా రూపొందించాలని కోరామన్నారు. జీఎస్టీలో మార్పుల వల్ల కలిగిన ఆర్థిక ప్రయోజనాలు, అలాగే పర్యవసానాలపై చర్చ జరగాలని విజ్ఞప్తి చేశారు. పత్తి, మొక్కజొన్న, అరటి, ఆక్వా రైతుల సమస్యలపై సభలో సమగ్రంగా చర్చించాలని కోరినట్లు చెప్పారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)తో కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అరటి, మొక్కజొన్న పంటలకు లభించే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)తోపాటు అమెరికా పన్ను విధానం కారణంగా ఏపీలోని ఆక్వా రైతుల ఇబ్బందులపై కూడా చర్చించాల్సి ఉందన్నారు. ఆక్వా రైతుల సమస్యలపై చర్చ జరిపి.. పార్లమెంట్ వేదికగా వారికి స్పష్టమైన హామీతోపాటు భరోసా ఇవ్వాలని కోరినట్లు వివరించారు. ఇక బహిరంగ సభలు, తొక్కిసలాటలో మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి..ఒక జాతీయ విధానం రూపొందించాలన్నారు. దీనిపై చర్చ సైతం జరగాలని కోరామని చెప్పారు. ఇటీవలి మొంథా తుపాను వల్ల ఏపీలో జరిగిన నష్టంపై చర్చకు అనుమతించాలని కూడా కోరినట్లు ఆయన తెలిపారు.

విశాఖపట్నం వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో జరిగిన సీఐఐ పార్టనర్‌షిప్ సమావేశంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామన్నారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు సరఫరా పథకంపై సైతం చర్చ జరగాలని ఈ సమావేశంలో కోరినట్లు తెలిపారు.

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిరణ్ రిజిజు అధ్యక్షతన ఆదివారం ఉదయం న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్ష పార్టీ సభ్యులకు కేంద్రమంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు సైతం ఆమోదం పొందనున్నాయి. వీటిపై కూడా ఆదివారం జరిగిన భేటీలో కీలకంగా చర్చించారు.

### ఆర్థికమంత్రి పయ్యావులతో

## ఉద్యోగ సంఘం నేతల భేటీ

అమరావతి (చైతన్యరథం): ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘం నేతలు ఆదివారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. ఉద్యోగులు, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సచివాలయ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని జేఏసీ నాయకుడు బొప్పరాజు కోరారు. ఉద్యోగికి రావాల్సిన బకాయిల వివరాలను పే స్లిప్ లో పొందు పరచాలని విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని కోరారు.

# పాలకొండలో టీడీపీ బలోపేతానికి వ్యూహం

## శ్రేణులతో అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ విస్తృత సమావేశం



పాలకొండ, (చైతన్యరథం): పాలకొండ టీడీపీ నియోజకవర్గ కార్యాలయాన్ని అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ సందర్శించారు. ఇంచార్జ్, పరిశీలకులతో కీలక సమావేశం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న పాలకొండ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ షిర్డీ సాయి బాబా దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత పాలకొండ పరిశీలకులు, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ గారితో సమావేశమై నియోజకవర్గ టీడీపీ కమిటీల పునర్వ్యవస్థీకరణ, గ్రామ, మండల స్థాయి నాయకత్వ బలోపేతం, బూత్ కమిటీల పటిష్టీకరణపై విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మండల కన్వీనర్ గండి రామినాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు, సీనియర్ నాయకులు కొండబాబు, మజ్జి జయశంకర్, చొంగ శివనంద, అల్లు బుల్లిబాబు,తదితరులు ఉన్నారు.

# ఎచ్చెర్ల తీరంలో బాంగ్లాదేశ్ మత్స్యకారులు

## అదుపులోకి తీసుకుని ఆకలిదప్పులు తీర్చిన మెరైన్ పోలీసులు

ఎచ్చెర్ల, (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం మూసవానిపేట వద్ద సముద్రతీరానికి బంగ్లాదేశకు చెందిన బోటు కొట్టుకొచ్చింది. అందులో 13 మంది మత్స్యకారులు ఉన్నారు. స్థానికులు, మెరైన్ పోలీసులు. తెలిపిన వివరాల ప్రకారం.. బంగ్లాదేశకు చెందిన 13 మంది మత్స్యకారులు సముద్రంలో చేపలవేటకు వెళ్లి తప్పిపోయారు. వెంట తెచ్చుకున్న ఇంధనం, భోజన సామగ్రి అయిపోవడంతో చేసేది లేక సముద్రంలో అలా కొన్ని రోజులు ఉండిపోయారు. పశ్చిమబెంగాల్, ఒడిశా మీదుగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బడివానిపేట పంచాయతీ మూసవానిపేట వద్ద తీరంలో లంగరు వేసుకొని ఉండిపోయారు. గమనించిన స్థానిక మత్స్యకారులు.. సంబంధిత బోటు ఈ ప్రాంతానికి చెందినది కాదని, అందులో ఉన్నవారు అనుమానితులుగా ఉన్నట్లు గుర్తించి స్థానిక, మెరైన్ పోలీసులకు సమాచారం అందించారు. మెరైన్ సీఐ బి.ప్రసాదరావు, స్థానిక ఎస్సై జి. లక్ష్మణరావులు సిబ్బందితో సముద్రతీరానికి చేరుకొని మూడు బోట్ల సాయంతో సముద్రంలోకి సిబ్బందిని పంపించి వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఒడ్డుకు వచ్చిన మత్స్యకారుల భాష, వేషధారణ ఆధారంగా బంగ్లాదేశకు చెందిన వారిగా గుర్తించారు. స్థానికులు, పోలీసులు వారితో మాట్లాడేందుకు ప్రయత్నించినా.. నీరసం, భయంతో వివరాలు చెప్పేందుకు ఇబ్బందిపడ్డారు. బంగ్లాదేశ్ భాష కొంచెం తెలిసిన స్థానిక మత్స్యకారులు వారితో మాట్లాడే ప్రయత్నం చేసి కొంత సమాచారం రాబట్టారు. వారం, పదిరోజుల నుంచి భోజనం లేదని, సముద్రంలో ఎటువెళ్తున్నామో తెలియని పరిస్థితిలో ఉండిపోయామని బంగ్లాదేశ్ మత్స్యకారులు వాపోయారు. 15 రోజులపైగా సముద్రంలో ఉండిపోయి. పరిస్థితి అల్లకల్లోలంగా ఉండటంతో భయంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒడ్డుకు చేరిన వెంటనే స్థానికులు మంటలు వేసి చలికాయించి, భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం వారిని కళింగపట్నం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా సరిహద్దు దాటి మనం దేశంలోకి వచ్చిన బంగ్లాదేశ్ మత్స్యకారులపై చట్టప్రకారం కేసు. నమోదుచేస్తామని మెరైన్ సీఐ తెలియజేశారు. 2008లో కూడా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం సముద్రతీరానికి బంగ్లాదేశ్ మత్స్యకారులు తప్పిపోయి కొట్టుకొచ్చారు.



# ఇరిగేషన్ వ్యవస్థను ధ్వంసం చేసిన జగన్

## నిప్పులు చెరిగిన మంత్రి నిమ్మల రామానాయుడు




నరసాపురం, (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో రూ. 12.50 కోట్లతో చేపట్టే నల్లిక్రీక్ పనులకు మంత్రి నిమ్మల ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వంలో శ్రీశైలం ప్రాజెక్టులో పలు నిర్మాణాలకు రూ. 200 కోట్లు, తుంగభద్ర గేట్లకు రూ. 54 కోట్లు, ధవలేశ్వరం బ్యారేజ్‌కు రూ. 150 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న భృతిని రూ. 20 వేలకు పెంచామని వివరించారు. ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ 12.50 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. నర్సాపురం తీరంలో నల్లి క్రీక్ తవ్వక పనులు చేపడతామని పేర్కొన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల పర్యటించారు. నరసాపురం మండలం వేములదీవిలో రూ 12.50 కోట్లతో చేపట్టిన నల్లి క్రీక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పుటేరు వీళ్లేందుకు పెద్ద బోటు ఎక్కారు. పరిమితికి మించి ఎక్కువమందిని బోటుపై ఎక్కించడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటులో సామర్థ్యానికి మించి జనం ఎక్కితే మునిగి పోదా అంటూ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల గురించి రైతులకు కలిసి వివరించలో భాగంగా విజయనగరం మండలం కోరుకొండపాలెం గ్రామంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విజయనగరం, (చైతన్యరథం): సారవకోట మండలం, బుడితి గ్రామానికి చెందిన నిక్కు సన్యాసిమ్మకు అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులు కోసం పద్దెనిమిది వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజూరు చేసిన చెక్కును, జలుమూరు మండలం, వెలుసోధ గ్రామానికి చెందిన గురువు స్వాతి అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చుల కోసం 30000/- (ముప్పై వేల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసిన చెక్కును ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

దెందులూరు, (చైతన్యరథం): రైతన్న కోసం కార్యక్రమంలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదివారం ఉదయం పెదవేగి మండలంలోని రాట్నాలకుంట, రాయన్నపాలెం గ్రామాల్లో పర్యటించి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతన్నలకు కూటమి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపిన అభినందన లేఖలను స్వయంగా రైతులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి అన్ని విధాల అండగా నిలుస్తూ కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.







# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

## సీఎం కార్యక్రమాల సమన్వయకర్త, జడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్, ఐజీ ఎస్పీ, ఎమ్మెల్యే లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పార్థసారథి

ఏలూరు, (చైతన్యరథం): ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక కేదరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతాధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి పింఛన్లు పెంపుదల చారిత్రాత్మక నిర్ణయం అని, ప్రతినెల ఒకటవ తేదీన రాష్ట్రంలో ఒక గ్రామం ఇంటింటికి వెళ్ళి పింఛన్లు పంపిణీ చెయ్యడం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందించి, వారి ఆర్ధిక, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. రైతుకు ఒక్కసారి కోకో,పొగాకు, మొక్కజొన్న పంటలు సమస్యలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉందని అన్నారు. ప్రతి రైతుకు టర్పాలిన్లు అందించడం వలన పంట నష్టాలను కొంత మేర తగ్గించ గలిగామని అన్నారు. ఆరుగాలం శ్రమించిన పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర అందించి, 24 గంటల్లో డబ్బులను నేరుగా వారి వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉంగుటూరు మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. . గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలకు ముఖ్యమంత్రి స్వయంగా వెళ్ళి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని సిద్ధం చేశామని అన్నారు. పర్యటన పూర్తి అయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక విధులు కేటాయించామని, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అత్యధిక పింఛను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందజేయటం ఏ ముఖ్యమంత్రి చెయ్యలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మా నియోజకవర్గంలో రూ 130 కోట్లు అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఆర్వోబి పనులు రూ 450 కోట్లు పూర్తి చేస్తామని అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా నియోజక వర్గంలో కాలువలు, బ్రిడ్జి నిర్మాణాలు, తదితర పనులు చేసుకున్నామన్నారు. జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏపీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జిల్లా మౌలిక సదుపాయాలు, ఆక్వా రైతులు, కొల్లేరు సమస్యలను దృష్టికి తీసుకొస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మూడు పార్టీ నాయకులు కలిసికట్టుగా సంక్షేమం, అభివృద్ధి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతా అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణ చంద్రరావు, ఆర్.సుస్మిత, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ లు, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు జీవితం అంకితం


## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టీకరణ

దెందులూరు, (చైతన్యరథం): పెదవేగి మండలం జగన్నాధపురంలోని బెయేర్షబా ప్రార్ధన సంఘం 25వ వసంతాల వేడుకలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు సంఘ వ్యవస్థాపకులు బ్రదర్ సాల్మన్ రాజు గారు ఆశీర్వదిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మెమెంటోలను అందజేసి శాలువాలతో సత్కరించారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పెదవేగి మండలం జగన్నాధపురంలోని గ్రామంలో 25 సంవత్సరాల క్రితం బెయేర్షబా ప్రార్థన సంఘాన్ని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బ్రదర్ కే సాల్మన్ రాజు సంఘ సభ్యులను విశ్వాసులను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.. కూటమి ప్రభుత్వం సిద్ధాంతాలైన పేదవారికి అండగా నిలవడం నీతి నియమాలతో కూడిన నిజాయితీ పరిపాలన ప్రజలకు అందించడం అనే పార్టీ సిద్ధాంతాలను కట్టుబడి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.




# దిత్వా తుపాను ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

## సన్నాహక సమావేశంలో అధికారులకు మంత్రి ఆనం ఆదేశం



నెల్లూరు, (చైతన్యరథం): దిత్వా తుపాను ముప్పు నేపథ్యంలో దీటిగా ఎదుర్కోవడానికి అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి... జిల్లా ప్రత్యేక అధికారి యువరాజు అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక అధికారి యువరాజ్ నెల్లూరు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు రోడ్లు భవనాల శాఖ, విద్యుత్ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి జిల్లాలో ప్రాణ, ఆస్తి, పశు, పంట నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయులు తో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలో సమృద్ధిగా నీళ్ళు ఉన్నాయని రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా కూడా గండి పడకుండా అన్ని చెరువులు,సాగునీటి వనరులు సంరక్షిస్తూ సంబంధిత అధికారులు నీటిని వాగుల ద్వారా ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ అత్యవసరమైతే సముద్రంలో కలిసేలా. చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జీవ నష్టం జరగకుండా అధికారులందరూ అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. జిల్లాలోని టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అవకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఎక్కడ ఏర్పడకుండా నిరంతర విద్యుత్ని అందించేలా అవసరమైన చోట బ్యాకప్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు.

తీర ప్రాంత ప్రదేశాలలో చౌక ధరల దుకాణం ద్వారా ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలని. వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సంవత్సరంలో ఇది రెండవ తుఫాను అని అన్నారు. అధికారులందరూ అప్రమత్తంగా వవ్యవహరించాలని సూచించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి యువరాజ్, జిల్లా ఎస్పీ వేజెండ్ల అజిత, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, ఏఎస్పి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి

## సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రతి పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటే లక్ష్యం



మనుబోలు, (చైతన్యరథం): పడమర వీధి ఎస్టీ కాలనీతో పాటు అక్కంపేటలో మెట్టు రవీంద్రరెడ్డి ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. గిరిజనులు, పేదలకు ఉపయోగపడే పనులు చేయడం చెన్నూరుకు చెందిన మెట్టు రవీంద్రరెడ్డికి ఎంతో ఇష్టం అన్నారు. అందులో భాగంగా పేదలకు ఉపయోగపడేలా ఆర్వో ప్లాంట్లు అందుబాటులోకి తెస్తున్నారన్నారు. ఇవే గాక రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో మరో మూడు ప్లాంట్లు సిద్ధమవుతున్నాయన్నారు. సెయిల్ కంపెనీ కూడా ఒక్కొక్కదానికి రూ.36 లక్షలు వెచ్చించి 14 ప్లాంట్లు ఏర్పాటు చేసిందన్నారు. రూ.7 లక్షల చొప్పున ఖర్చు చేస్తూ మరో 33 ప్లాంట్లు ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రతి పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నామన్నారు. రిజనుల అభ్యున్నతిపైనా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఇప్పటి వరకు 3 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామన్నారు. 12 గిరిజన కాలనీలను పామాయిల్ కంపెనీలు దత్తత తీసుకున్నాయని వెల్లడించారు. మిగిలిన కాలనీలను కూడా పారిశ్రామికవేత్తలకు దత్తత ఇచ్చే ప్రయత్నంలో ఉన్నామన్నారు. టీపీ గూడూరు మండలం మల్లికార్జునపురంలోని 280 కుటుంబాలను సెయిల్ కంపెనీ దత్తత తీసుకుందని వెల్లడించారు. ఆ గ్రామంలో ఈ ఏడాది రూ.3 కోట్లు ఖర్చుపెట్టడంతో పాటు వచ్చే ఏడాది నుంచి ఏటా రూ.1.30 కోట్లు ఖర్చుపెడతామని సెయిల్ప్రకటించిందని తెలిపారు. జెమినీ కంపెనీ బ్రహ్మదేవం గిరిజన కాలనీలో రూ.93 లక్షలతో పనులు ప్రారంభించిందన్నారు. ప్రతి గిరిజన కాలనీలోనూ ఆయా కంపెనీలు యాక్షన్ ప్లాన్ చేపట్టాయని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏనాడు పేదల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదు సమాజంలో అత్యంత అమాయకులైన గిరిజనుల అభ్యున్నతిని పూర్తిగా విస్మరించారు వేలాది మందికి కనీసం ఆధార్ కార్డు ఇప్పించలేకపోయారు. సచివాలయాలు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితిగిరిజనుల కోసం నిర్మించిన ఇళ్లు కూడా అక్రమాలకు నిలయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత నాసిరకంగా కట్టారని ధ్వజమెత్తారు. సర్వేపల్లిలో గిరిజనులకు చెందిన 6 ఎకరాలను కంపెనీలకు అమ్మేసుకున్నారని ఆరోపించారు. వావిలేటిపాడులో దళితుల భూములను చెరబట్టారన్నారు. ప్రజల కష్టాలను తొలగించకపోగా కొత్తకొత్త సమస్యలు సృష్టించి దోపిడీకి పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో పేదలకు ఎంత వరకు సాయం చేయగలమో అంతవరకు శాయశక్తులా చేస్తామని పేర్కొన్నారు.



తాడిగడప మున్సిపాలిటీ పోరంకి గ్రామం నేతాజీ రోడ్డు ప్రారంభోత్సవంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరులో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి కొలుసు

# పూర్తి కావస్తున్న పుష్కరాల పనులు

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): వచ్చే గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు చేపట్టాల్సిన పనులు, ప్రతిపాదనలపై అధికార యంత్రాం గం నుంచి పూర్తిస్థాయి కార్యాచరణ రావాల్సి ఉంది. గత పుష్కరాలకు రూ.1306 కోట్లతో ప్రతిపాదనలుంటే, ఈ దఫా రూ.5,705 కోట్లు అవసరమని అంచనా వేశారు.. వారం తరువాత ప్రత్యేకాధికారి సమక్షంలో మరో దఫా తుది అంచనాలు సిద్ధంచేస్తారు. కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశు నిర్వహించారు. ఎంపీ పురందేశ్వరి... మంత్రి కందుల దుర్గేష్, ఎమెల్సీలు సోము వీర్రాజు, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు హాజరయ్యారు. వచ్చే మార్చిలోగా రైల్వే పనులుగోదావరి రైల్వేస్టేషన్లో రూ.5 కోట్లతో ప్లాట్ఫాం విస్తరణ, ఇతర వసతులు, కొవ్వూరులో అభివృద్ధి పనులను వచ్చే మార్చిలోగా పూర్తి చేస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు. నిడదవోలు జంక్షన్లోనూ వసతులు కల్పించాలని మంత్రి దుర్గేష్ ఆదేశించారు.విజయవాడ నుంచి వచ్చే భక్తులను సాధ్యమైనమేర కొవ్వూరు, నిడదవోలు పరిధిలో ఘాట్లకు. పరిమితం చేస్తామని, ఉత్తరాంధ్ర నుంచి రైళ్లను రాజమహేంద్రవరం వరకు వచ్చేలా చేయాలని సూచించారు.తర్పణాలు, వాయినాలు ఇచ్చేందుకు బ్రాహ్మణుల్లో స్థానిక స్థానికేతర సమస్య రాకుండా స్పష్టత ఇవ్వాలని దేవాదాయ శాఖ అధికారులకు ఎంపీ, మంత్రి సూచించారు. పుణ్యస్నానాలంటే రాజమహేంద్రవరమే కాకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ ఘాట్ల ఏర్పాటు, విస్తరణ, అనుసంధానానికి నిర్ణయించారు. కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరం, రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో పనులను యూనిట్లుగా విభజించారు.

# గుడివాడలో హుషారుగా సైక్లోథాన్ 2025 సైకిల్ ర్యాలీ

## పాల్గొన్న ఈగల్ టీం ఐజి రవి కృష్ణ, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దంపతులు

గుడివాడ, (చైతన్యరథం): గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో.... సైకిల్ తొక్కు బ్రో నినాదంతో గుడివాడ సైక్లోథాన్ 2025 సైకిల్ ర్యాలీ ఆదివారం ఉదయం గుడివాడలో సందడి వాతావరణం లో జరిగింది. ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు యువతతో కలిసి.... ఈగల్ టీం ఐజి ఆర్కే రవికృష్ణ, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుఖద దంపతులు, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పలు అధికార ప్రముఖులు సైకిల్ తొక్కుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి ఈగల్ టీం ఐజి రవి కృష్ణ మాట్లాడారు...ఆంధ్రప్రదేశ్ లో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామన్నాయి. తాము పట్టుకున్న అనేక కేసుల్లో చెడి స్నేహాలతో డ్రగ్స్ బారిన పడి ఎందరో అమాయకులు తమ జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. మంచి అలవాట్లు...చెడు అలవాట్లు ఈ రెండిటికి మధ్య వ్యత్యాసాన్ని చిన్నతనం నుండి గుర్తించాలన్నారు.మంచి అలవాట్లతో మనం ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునీ....చెడు అలవాట్లతో పతనమైపోతామని ఐజీ రవి కృష్ణ పేర్కొన్నారు. అమ్మానాన్నల కలలను నిజం చేసేలా ప్రతి ఒక్కరూ మంచివైపు నడవాలని ఐజి పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతున్నారన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనేది మనందరి నినాదం కావాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మాలంటే భయపడే రోజులు వచ్చాయని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో అందరం భాగస్వామ్యం అవుదామన్నారు.డ్రగ్స్ సమాచారం తెలిస్తే ప్రభుత్వ టోల్ ఫ్రీ 1972 నంబర్ కు సమాచారం అందించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ... ఓ మంచి కార్యక్రమానికి ఇన్ని వేలమంది చిన్నారులు రావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడంలో తాము చేస్తున్న కృషికి.... నేడు చిన్నారులు ఇస్తున్న ప్రోత్సాహం చూస్తుంటే తాము మరింత ఉత్సాహంగా పనిచేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ముందుగా ఫ్రీ సొసైటీ సై నో టూ డ్రగ్స్ ప్రచార ఫ్ల కార్డులను ఐజి రవి కృష్ణ, ఎమ్మెల్యే రాము ఇతర ప్రముఖులు ఆవిష్కరించగా...ఎమ్మెల్యే రాము దంపతులు పావురాలు వదిలి ర్యాలీను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఐజి రవి కృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, ఎమ్మెల్యే రాము స్టేడియం పతాకాన్ని ఎగరవేశారు. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు జెండా ఊపి సైకిల్ ర్యాలీలను ప్రారంభించారు. పెద్ద ఎత్తున ర్యాలీ సీనియర్ జూనియర్ విభాగాల్లో ర్యాలీ జరుగుతున్న దృష్ట్యా గుడివాడ పట్టడంతో పాటుగా ర్యాలీ జరిగే రూట్లలో ట్రాఫిక్ మల్లిస్తూ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు స్టేడియం కమిటీ తరఫున సర్టిఫికెట్స్ మరియు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, ఈగల్ టీం ఐపీఎస్ మహేశ్వర రాజు,మచిలీపట్నం డిఎస్పీ రాజా, ఐఎంఏ పెద్దలు డాక్టర్ పొట్లూరి వంశీ, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, టీం వెనిగండ్ల సభ్యులు, పలు స్వచ్ఛంద, సామాజిక సంస్థల పెద్దలు, ఐఎంఏ వైద్యులు, సైకిల్ క్లబ్ సభ్యులు, వేలాదిగా విద్యార్థుల విద్యార్థులు యువతరం పాల్గొన్నారు.





# అనుక్షణం అన్ని విధాలుగా అప్రమత్తం

## దిత్వా తుపాను జాగ్రత్తలపై అధికారులతో సమీక్షలో మంత్రి నారాయణ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): బంగాళాఖాతంలో దిత్వా తుపాన్ కొనసాగుతున్న నేపథ్యంలో నెల్లూరుజిల్లా ప్రజలను అధికారులను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితుల్ని మంత్రి అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. ఇటు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలనన్నారు.. తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండాలని.. వారికి ఏం అవసరం వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన సహాయ పునరావాస పనులు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని పేదలను పునరావాస కేంద్రాలకు తరలించాలని కార్యకర్తలకు, అధికారులకు తెలిపారు.. నిరంతరం జిల్లాలో జరుగుతున్నటువంటి వర్షపాతం నమోదుపై వివరాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ కార్యకర్తలకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు. అధికారులు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల మనోవికాసానికి విజ్ఞాన యాత్రలు



కనిగిరి, (చైతన్యరథం): విద్యార్థుల్లో ఉత్సాహం, విజ్ఞానం, కొత్త దృక్పథం పెంపొందించేందుకు విహారయాత్రలు ఎంతో ఉపయోగకరమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి పేర్కొన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల అభ్యాసానికి తోడు ప్రాక్టికల్ నాలెడ్జ్, కొత్త అనుభవాలు అందించాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే ఈ యాత్రలకు ముందుకొచ్చారని ఆమె వివరించారు. ఆదివారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థినులు, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థినులు కలిపి మొత్తం నాలుగు ప్రత్యేక బస్సులలో భైరవకోనకు తరలివెళ్లారు. యాత్ర మొత్తం విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. భైరవకోన సందర్శన సందర్భంగా విద్యార్థినుల్లో అపారమైన ఉత్సాహం కనిపించిందని, అక్కడి ప్రకృతి అందాలు, చారిత్రక ప్రదేశాల పరిచయం విద్యార్థుల విజ్ఞానానికి ఎంతో దోహదం చేసేలా ఉందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సొంత నిధులతో ఈ విహారయాత్రను ఏర్పాటు చేయడం పట్ల ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ జయలక్ష్మి, విద్యార్థినులు కృతతలు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## నేలపాటి ఉద్యోగ విరమణ సభలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడి

బుచ్చిరెడ్డిపాలెం, (చైతన్యరథం): వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్.జి.టి. ఉపాధ్యాయుడిగా సేవలందించి, నిబద్ధతతో తన బోధనా ప్రస్థానాన్ని కొనసాగించిన నేలపాటి వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ చేశారు. బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ "గత నలభై రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తూ అనేకమంది విద్యార్థులను జ్ఞానదీప్తులుగా తీర్చిదిద్దిన నేలపాటి వెంకటేశ్వరరావు సేవలు అపారమైనవన్నారు. "ఉపాధ్యాయ వృత్తి ఒక పవిత్రమైన వృత్తి. తమ కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించే గురువులు తరతరాలకు ఆదర్శప్రాయులు నేలపాటి వెంకటేశ్వరరావు సేవలు విద్యావ్యవస్థకు శోభను చేకూర్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



## రాట్నాలమ్మ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు, (చైతన్యరథం): "ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం పెదవేగి మండలం రాట్నాలకుంటలోని శ్రీ రాట్నాలమ్మ అమ్మవారిని ఆదివారం దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకంకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు ఆలయ పాలకవర్గ చైర్మన్ మన్నే శ్రీనివాస్ కండువా కప్పి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ప్రముఖ న్యాయవాది మాగంటి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, ఆలయ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# కోవూరులో గంజాయి మాట వినిపించకూడదు

## అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పోలీసులకు ఆదేశాలు

కోవూరు, (చైతన్యరథం): గంజాయి నియంత్రణలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. నెల్లూరు నగరంలో మాగుంట లే అవుట్‌లోని ఆమె నివాసంలో నియోజకవర్గ పరిధిలోని కోవూరు, బుచ్చి, కొడవలూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లతో ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యువత జీవితాలను ఛిద్రం చేస్తున్న గంజాయి విక్రయాలు, సేవనం పై ప్రత్యేక దృష్టి సారించి కోవూరు నియోజకవర్గంలో గంజాయి అన్న పదమే వినపడని విధంగా నిఘా పెంచాలని కోరారు. పాఠశాలలు, అనుమానిత ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలో ఏర్పాటు చేయాలని అవసరమైతే డ్రోన్స్ ద్వారా గంజాయి బ్యాచుల కదలికలు పసికట్టాలని కోరారు. అభంశుభం తెలియని యువత గంజాయి మత్తుకు బానిసలై భవిషత్తును బుగ్గి పాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి వ్యసనానికి డబ్బులు లేనప్పుడు యువత దొంగతనాలు యితర నేరాలకు పాల్పడుతూ అసాంఘిక శక్తులుగా మారుతున్నారన్నారు. గంజాయి వ్యసనం యొక్క అనర్ధాలను వివరిస్తూ పాఠశాలలు, కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎమ్మెల్యే



ప్రశాంతి రెడ్డి సూచించారు. తల్లిదండ్రులుఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు గుర్తిస్తే వారిని పునరావాస కేంద్రాలకు తరలించి మామూలు మనుషులుగా మార్చేందుకు చొరవ చూపాలన్నారు. గంజాయి సేవనం, విక్రయాలను అరికట్టడం అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతతో కృషి చేయాలని కోరారు.

### చికెన్ వ్యర్థాలతో చేపల సాగుపై కఠిన చర్యలు

చికెన్ వ్యర్ధాలతో చేపల సాగు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె సందర్భంగా పోలీసులను కోరారు. చికెన్ వేస్ట్ తో చేపల సాగు కారణంగా భూగర్భ జలాలు కలుషితం అవడమే కాకుండా పర్యావరణ సమతుల్యతకు భంగం కలుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో చికెన్ వ్యర్ధాలతో చేపల సాగు చేసే వారిని గుర్తించి గ్రామ పెద్దల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. తప్పు చేసిన వారి విషయంలో తన మన తారతమ్యాలు చూపాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే చికెన్ వ్యర్ధాలతో చేపల సాగు నియంత్రణలో పోలీసులకు ప్రజలు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు సిఐలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సురేంద్రబాబులతో పాటు పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, అడపాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

## ఆహ్వానించి కండువా కప్పిన పులివెందుల టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి

పులివెందుల, (చైతన్యరథం): వేంపల్లెకు చెందిన మొండోదు గౌస్, ఇస్మాయిల్ కుటుంబాలు పెద్ద ఎత్తున వైసీపీ వెంపల్లె మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి, వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వేంపల్లె అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే వేంపల్లె అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వేంపల్లెను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేంపల్లె మండలంలో అన్ని ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, పంచాయితీలను గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం పై సతీష్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

వేంపల్లిలో రిగ్గింగ్గకు పాల్పడాలని సతీష్ రెడ్డి కుటుంబం చూస్తే ధైర్యంగా అడ్డుకున్న చరిత్ర టిడిపి కార్యకర్తలదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపల్లె మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యమే సీఎం చంద్రబాబుకు ముఖ్యం

## 27మంది లబ్దిదారులకు 17.50లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, చైతన్యరథం): నియోజకవర్గంలోని 19మంది లబ్ధిదారులకు 12లక్షల రూపాయల విలువైన చెక్కులు పంపిణీ జరిగింది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర తపిస్తారని పేర్కొన్నారు. అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ కి చెందిన లక్ష్మీ వర ప్రసాద్కి 50వేల 2వందల రూపాయలు, కృష్ణమరెడ్డిపల్లి కి చెందిన కుంచపు వినోద్ కుమార్కి 20వేల రూపాయలు, చియ్యేడు గ్రామానికి చెందిన చిత్రా రామమూర్తికి 1లక్ష 51వేల 5వందల రూపాయలు ఆత్మకూరు మండలం వడ్డిపల్లి కి చెందిన పూల నరసమ్మ కి 35వేలు, ఆత్మకూరు కి చెందిన మిట్ట పద్మావతి కి 65వేలు, పి.సిద్ధరాంపురముకి చెందిన ఇడిముడి సంజన కి 35వేల 5వందలు రూపాయలు, రాప్తాడు మండలంపెసరకుంటకి చెందిన దేవరకొండ యమునకి 71వేల రూపాయలు, ఎం బండమీదపల్లి కి చెందిన తమ్మినేని రంగయ్య కి 49వేలు రూపాయలు, పెసరకుంటకు చెందిన సాకే సోమశేఖర్ కి 1లక్ష 39వేల రూపాయలు, ఎం.చెర్లోపల్లికి చెందిన గంధం నరేష్ బాబు కి 40వేల రూపాయలు, రాప్తాడుకి చెందిన పామల్ల తనీష్కి 34వేల రూపాయలు, రాప్తాడు కి చెందిన ఎన్ లతకి 51వేల వంద రూపాయలు, కనగానపల్లి మండలం భానుకోటకి చెందిన బాల లక్ష్మీ దేవికి 20వేల 100రూపాయలు, కొండపల్లికి చెందిన గొల్ల గోవిందమ్మ కి 44వేల రూపాయలు, కనగానపల్లి కి చెందిన సాకే పక్కీరమ్మ కి 23వేల 400రూపాయలు, చెన్నేకొత్తపల్లి మండలం చెన్నేకొత్తపల్లికి చెందిన పెనుకొండ హరి కి 51వేల 5వందల రూపాయలు, రామగిరి మండలం ఎం.సీపల్లికి చెందిన ఎరుకల సుబ్బరాయుడుకి 30వేల 6వందల రూపాయలు, వెంకటాపురముకి చెందిన వి గోవిందమ్మకి 40వేల 5వందల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల లబ్ధిదారులు ముఖ్య నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు.




# ప్రపంచ తెలుగు మహాసభల కోసం ఒడిశా గవర్నర్కు ఆహ్వానం

గుంటూరు, (చైతన్యరథం): ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5. వరకు గుంటూరులో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొనాలని ఒడిశా గవర్నర్ కుభంపాటి హరిబాబుకు నిర్వాహకులు ఆహ్వానపత్రిక అందజేశారు.. భువనేశ్వర్లోని రాజభవన్లో పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆయన్ను కలిశారు. అమరావతి శ్రీ సత్య సాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదికపై జనవరి 3న సాయంత్రం నిర్వహించే పూర్ణ కుంభ పురస్కార సభకు ముఖ్య అతిథిగా -విచ్చేయాలని ఆహ్వానించారు. తమ ఆహ్వానానికి ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని గజల్ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. 'తెలుగు మాట ప్రతి నోట' అనే మహా సంకల్పంతో ప్రజలందరూ పయనించాల్సిన అవసరం ఉందని గవర్నర్ హరిబాబు అభిప్రాయపడ్డారన్నారు.

# ఏ రంగంలోనైనా క్రమశిక్షణే ప్రధానం

## అంతర్ జిల్లా జూడో పోటీల ముగింపు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



ధర్మవరం, (చైతన్యరథం): ఏ రంగంలోనైనా క్రమశిక్షణ చాలా ముఖ్యమని అది లేకుండా ఎక్కడా రాణించలేమని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్ -14, 19 బాల బాలికల 69వ అంతర్ జిల్లా జూడో ఛాంపియన్ షిప్ 2025 - 2026 పోటీలు ఆదివారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 13ఉమ్మడి జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు. మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్న 600 మందికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టీషర్టు అందజేశారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో అండర్-14, 19లో అనంతపురం వారు విజయం సాధించారు. బాలుర విభాగంలో అండర్ 14లో అనంతపురం, అండర్ 19 లో చిత్తూరు జిల్లాకు చెందినవారు విజయం సాధించారు. విజేతలకు పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ క్రీడాకారులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఇద్దర్ని అన్నారు. మిమ్మల్ని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులతో పాటు కోచ్ లను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో క్రీడల్లో మిమ్మల్ని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉండాలన్నారు. అలాగే కోచ్ లను తమ పిల్లలుగా భావించి మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు వెళ్లేలా చేస్తున్నారన్నారు. ఒకప్పుడు తాను కూడా కరాటేలో రాణించేవాడినని... అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా పోటీల్లో పాల్గొనలేకపోయానన్నారు. ఇంతమంది క్రీడాకారులను చూసి చాలా సంతోషంగా ఉందని శ్రీరామ్ ఉన్నారు. అయితే ఏ రంగంలో అయినా సరే క్రమశిక్షణ చాలా ముఖ్యమని.. జూడో వంటి పోటీల్లో ఇది నేర్చుకోవాలన్నారు. క్రీడలకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం అందిస్తోందని.. దీంతోపాటు ఈ క్రీడా పోటీలకు స్థానికంగా ఉన్నవారు కూడా ఎంతో సహకారం అందించారన్నారు. ఇందులో పూర్వ విద్యార్థులు అందించిన సహకారం గురించి అందరూ ప్రత్యేకంగా చెబుతున్నారన్నారు. ఇప్పుడు ఓడిపోయిన వారు నిరాశ చెందవద్దని ప్రతి ఓటమి గెలుపుకు నాంది అన్నది మర్చిపోవద్దన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే వారే నిజమైన క్రీడా స్ఫూర్తి ప్రదర్శించిన వారవుతారని.. పరిటాల శ్రీరామ్ అన్నారు. మరో వైపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపన్నది ఇక్కడ ముఖ్యం కాదని పోటీల్లో.. ఎంతవరకు మనం ప్రదర్శన ఇచ్చామన్నదే ప్రధానమని అభిప్రాయపడ్డారు. ఈ పోటీలు నిర్వహించిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# పరిశోధనల్లో దూసుకుపోతున్న భారత్: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందన్నారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్లో ప్రధాని ప్రసంగిస్తూ మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని.. మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని అన్నారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని అన్నారు. కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందన్నారు. అందులో అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారన్నారు. వాటికి జీపీఎస్ మద్దతు లేకపోవడం వల్ల డ్రోన్లు నేలకూలుతున్నప్పటికీ.. పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు. యువతలో ఉన్న ఇటువంటి గొప్ప సంకల్ప బలమే దేశాన్ని వికసిత్ భారత్ మార్చేందుకు తోడ్పడుతుందన్నారు.

## ఎస్ఐఆర్ వారం పొడిగింపు




న్యూఢిల్లీ: పన్నెండు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ( ఎస్ఐఆర్) ప్రక్రియను ఏడు రోజులు పొడిగిస్తూ భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) నిర్ణయం తీసుకుంది. ఓటర్లు తమ వివరాలను తనిఖీ చేసుకునేందుకు, అప్‌డేట్ చేసుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ముసాయిదా ఎన్నికల జాబితా డిసెంబర్ 9వ తేదీకి బదులుగా డిసెంబర్ 16న విడుదల అవుతుంది. తుది ఓటర్ల జాబితా 2026 ఫిబ్రవరి 7వ తేదీకి బదులుగా ఫిబ్రవరి 14న విడుదలవుతుంది. ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశ అండమాన్ నికోబార్ ఐలాండ్స్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో జరుగుతోంది. తొలి విడత ఎస్ఐఆర్ బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెప్టెంబర్‌లో పూర్తయింది. ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం, ఎన్యూమరేషన్ పీరియడ్ డిసెంబర్ 11వ తేదీకి మారింది. రేషనలైజేషన్, రీ అరేంజ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్ల గడువు డిసెంబర్ 11వ తేదీ వరకూ ఉటుంది. కంట్రోల్ టేబుల్ అప్డేషన్, ముసాయిదా జాబితా ప్రక్రియ డిసెంబర్ 12-15 వరకూ జరుగుతుంది. ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16న ప్రచురితమవుతుంది. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16 నుంచి 2026 జనవరి 15వ తేదీ వరకూ గడువు ఉంటుంది. నోటీస్ ఫేజ్ డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7 వరకూ ఉంటుంది. ఫిబ్రవరి 14న తుదిజాబితా విడుదలవుతుంది.

## నేషనల్ హెరాల్డ్ కేసు..

**సోనియా, రాహుల్‌పై కొత్త ఎఫ్ఐఆర్**

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) కాంగ్రెస్ అగ్రనేతలు సహా మరికొందరిపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. వీరందరూ కుట్రపూరితంగా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆస్తులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది. కాగా మోతీలాల్ వోరా 2020లో మృతిచెందగా.. ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకోగా.. రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా రూ.50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు అభియోగపత్రంలో ఈడీ పేర్కొంది. ఈ కేసులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలా..వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అంశాన్ని ఢిల్లీ కోర్టు డిసెంబర్ 16కు వాయిదా వేసిన తరుణంలో కొత్త ఎఫ్ఐఆర్ వెలుగులోకి వచ్చింది.

# సభ సజావుగా సాగేందుకు సహకరించండి

**- విపక్ష సభ్యులకు కేంద్రం వినతి**

**- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష భేటీ**



న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఆదివారం న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలంటూ విపక్ష పార్టీలకు చెందిన సభ్యులను కేంద్రం కోరింది. అలాగే ఈ సమావేశాల్లో సభలో ప్రవేశపెట్టిన బిల్లులను ఆమోదించేందుకు మద్దతు ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘవాల్, ఎల్. మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్ రెడ్డి (వైసీపీ), సురేష్ రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన), కమల్ హాసన్, డెరాక్ ఒబ్రెయిన్, తిరుచ్చి శివ, టీఆర్ బాలు, కళ్యాణ్ బెనర్జీ సహా పలు పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు హాజరయ్యారు.

ఈ సమావేశాల్లో కొత్తగా మొత్తం 10 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. నాలుగు ఆర్థిక సవరణ బిల్లులతో పాటు కాలం చెల్లిన మొత్తం 120 చట్టాలను రద్దు చేసే బిల్లు, హెూం, అణుశక్తి, విద్య, రహదారులకు సంబంధించి మరో ఐదు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అణుశక్తిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చట్టం చేసేందుకు బిల్లును ప్రవేశపెట్టనుంది. దేశంలో నేషనల్ హైవేలు (జాతీయ రహదారులు) వేగవంతంగా పూర్తయ్యేలా పారదర్శకతో కూడిన భూసేకరణ కోసం కీలకమైన చట్ట సవరణ బిల్లును సైతం ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. భారత ఉన్నత విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు కీలక బిల్లుతోపాటు శాస్త్ర, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన రంగం, ఉన్నత విద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యంగా, సమన్వయంతో పనిచేసేందుకు ఈ ఉన్నత విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అలాగే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి పార్లమెంట్ సెలెక్ట్ కమిటీల పరిశీలనకు పంపిన మరో రెండు బిల్లులను ఈ శీతాకాల సమావేశాల్లో ఆమోదింపజేసుకునేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది.

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత.. అంటే 2014 నుంచి నేటి వరకు ఈ సారే అతి తక్కువ రోజులు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఈవీఎంలు, ఎస్ఐఆర్, మావోయిస్టులపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరి, తదితర అంశాలను లక్ష్యం చేసుకుని అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి.

## ఏ 320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్య పరిష్కారం



న్యూఢిల్లీ: భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ 320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారులు ఆదివారం వెల్లడించారు. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. ఎయిర్ బస్‌కు చెందిన ఏ 320 రకానికి చెందిన 338 విమానాలను భారత్ వినియోగిస్తోంది. ఇవి ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద ఉన్నాయి. వీటిల్లో 323 మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉండగా.. ఆరు మెయింటె న్స్‌లో ఉన్నాయి. మరో తొమ్మిది విమానాలకు ఎటువంటి అప్‌డేట్ అవసరంలేదని డీజీసీఏ అధికారులు తెలిపారు. సూర్యుడి వేడి కారణంగా ఎయిర్‌బస్ ఏ 320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ బ్లూ ఏ 320 అనే విమానానికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు అనివార్యమని ఎయిర్‌బస్ పేర్కొంది. భారత్‌తో సహ ప్రపంచవ్యాప్తంగా 6 వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్ డేషన్ అవసరమని పేర్కొంది.

## తమిళనాడులో దిత్వా బీభత్సం

**- వర్షాలకు ముగ్గురి మృతి**

**- 57 వేల హెక్టార్లలో పంట నష్టం**



చెన్నై: తమిళనాడులో దిత్వా తుపాను తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తుపాను కారణంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ముగ్గురు మృతి చెందారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ నుంచి తమిళనాడు మంత్రి కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా తూత్తుకుడి, తంజావూరులో గోడ కూలి ఇద్దరు మరణించారని, మైలాడుతురైలో విద్యుదాఘాతంతో 20 ఏళ్ల యువకుడు ప్రాణాలు కోల్పోయాడని చెప్పారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండటంతో డెల్టా జిల్లాల్లో వేలాది హెక్టార్లలో పంట నీటమునిగిందని, 149 పశువులు ప్రాణాలు కోల్పోయాని రామచంద్రన్ చెప్పారు. నాగపట్నంలో 24,000 హెక్టార్లు, తిరువారూర్‌లో 15,000 హెక్టార్లు, మైలాడుతురైలో 8,000 హెకార్ట పంట దెబ్బతిందని, మొత్తమ్మీద 57,000 హైక్టార్లలో పంట దెబ్బతిందని చెప్పారు.

**రెండు బస్సులు ఢీ**

## 11 మంది మృతి

శివగంగ: తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 11 మంది మృతిచెందారు. శివగంగ జిల్లాలోని తిరుపత్తూరులో ఆదివారం ఎదురెదురుడా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా.. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# బైడెన్ ఆటోపెన్ సంతకాలు రద్దు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన నిర్ణయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తనకుముందు దేశాధ్యక్షుడిగా పనిచేసిన జో బైడెన్ ఆటో పెన్‌తో సంతకం చేయడం ద్వారా వెలువరించిన కార్యనిర్వాహక ఆదేశాలన్నింటినీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. వాటికి ఇకపై ఎలాంటి చట్టబద్ధత ఉండదని స్పష్టం చేశారు. జో బైడెన్ తన పదవీకాలంలో దాదాపు 92శాతం ఆదేశాలపై ఆటోపెన్‌తోనే సంతకాలు చేసినట్టు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా బైడెన్‌ను నిద్రమత్తు కలిగివున్న వ్యక్తి (స్లీపీ)గా అభివర్ణించారు. ఈమేరకు తన సోషల్ మీడియా 'సోషల్ ట్రూత్' వేదికగా వెల్లడించారు. "స్లీపీ జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన పత్రాలన్నీ చెల్లుబాటు కాకుండా పోయినట్లే. అవి దాదాపు 92శాతం వరకు ఉన్నాయి. వాటికి ఇకపై ఎలాంటి చట్టబద్ధత ఉండదు. అధ్యక్షుడి నుంచి ప్రత్యేకంగా ఆమోదం లభించకపోతే ఆటో పెన్‌ను ఉపయోగించడానికి అనుమతి లేదు" అని ట్రంప్ అన్నారు. సంతకాల విషయంలో అధ్యక్షుడి అనుమతి తీసుకొని ఆటోపెన్ వాడాల్సి ఉంటుంది. బైడెన్‌కు తెలియకుండా ఆ ఆటోపెన్‌ను ఆయన సిబ్బంది ఉపయోగించినట్టు ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఆటోపెన్ అనేది ఒక యంత్రం. ఇది ఒక వ్యక్తి సంతకాన్ని లేదా చేతిరాతను కాపీ చేసి పత్రాలపై ముద్రిస్తుంది. వైట్ హౌస్‌లో దీనిని సాధారణంగా అధ్యక్షుడి షెడ్యూల్ రద్దీగా ఉన్నప్పుడు అనేక పత్రాలపై త్వరగా సంతకాలు చేయడానికి ఉపయోగిస్తారు.

# ఖలీదా ఆరోగ్య పరిస్థితి విషమం



తమ దేశ మాజీ ప్రధాని ఖలీదా జియా (80) ఆరోగ్య పరిస్థితి మరింతగా దిగజారుతుండటంపై బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షహాబుద్దీన్ శనివారం విచారం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ ఆమె త్వరగా కోలుకోడానికి ప్రార్థనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 23న ఆరోగ్యం విషమించడంతో ఖలీదాను ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఛాతీలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆమె గుండె, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం పడినట్టు అభిజ్ఞవర్గాలు తెలిపాయి. "దేశ ప్రజాస్వామ్యం పరివర్తన చెందుతున్న ఈ కీలక దశలో మాజీ ప్రధాని ఖలీదా జియా త్వరగా కోలుకోవాలని నేను ఆకాంక్షిస్తున్నాను" అని అధ్యక్షుడు షహాబుద్దీన్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి సలహాదారు అయిన మొహమ్మద్ యూనస్ తన నేతృత్వంలోని సలహా కమిటీని అత్యవసరంగా సమావేశపరిచి ఖలీదా జియా కోలుకోవాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించారు. మరోవైపు లండన్‌లో తలదాచుకుంటున్న ఆమె కుమారుడు రెహమాన్.. బంగ్లాదేశ్‌కు తిరిగి రావడం తన చేతుల్లోలేని విషయమని ప్రకటించారు. ఆయన 2008నుంచీ లండన్‌లో ఉంటున్నారు.

# లండన్‌కు పాన్ మరకలు!

## సమస్యపై వీడియో వదిలిన బ్రెంట్ కౌన్సిల్



బ్రిటన్ రాజధాని లండన్ నగరానికి పాన్ మరకలు ప్రధాన సమస్యగా తయారైందట. లండన్‌లోని బ్రెంట్ కౌన్సిల్.. ఈ పాన్ మరకల సమస్యపై విడుదల చేసిన వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాన్ ఉమ్మడం వల్ల వీధులు, భవనాలు, షాపులముందు భాగంలో ఏర్పడిన ముదురు ఎరుపురంగు మరకలు, వాటిని శుభ్రం చేయడానికి అవుతున్న భారీ ఖర్చుకు సంబంధించి వీడియోలో స్పష్టంగా చూపించారు. ఒక్క బ్రెంట్ కౌన్సిల్ పరిధిలోనే పాన్ ఉమ్మేసిన మరకలను తొలగించేందుకు ఏటా 30 వేల బ్రిటన్ పౌండ్లు.. భారత కరెన్సీలో దాదాపు రూ.31 లక్షల ఖర్చవుతోంది. దీనికి తోడు.. పాన్ మరకలు అసహ్యంగా కనిపిస్తున్నాయని.. కౌన్సిల్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లండన్‌లో మరీ ముఖ్యంగా దక్షిణాసియా నుంచి వచ్చినవారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పాన్ నమలడం, ఉమ్మివేయడం వల్ల వీధులు, ప్రభుత్వ భవనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ వీధుల్లో పేరుకుపోయిన ఈ ముదురు ఎరుపు రంగు పాన్ మరకలను శుభ్రం చేయడానికి ఏటా భారీగా ఖర్చు చేస్తుండటంతో.. ఈ ఖర్చు స్థానిక పన్ను చెల్లింపుదారులపై భారం మోపుతున్నారు. ఈ క్రమంలోనే బ్రెంట్ కౌన్సిల్ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను విడుదల చేయగా.. అది వైరల్ అవుతోంది.

# మళ్లీ.. కాల్పుల కలకలం

- కాలిఫోర్నియాలో దుండగుల దుర్ఘటన
- పదుల సంఖ్యలో ప్రజలకు గాయాలు

అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం చోటుచేసుకుంది. కాలిఫోర్నియాలోని స్టాక్టన్‌లో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కాల్పులకు తెగబడినట్టు శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్టు పేర్కొంది. క్షతగాత్రుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. స్టాక్టన్‌లోని హోటల్లో ఓ చిన్నారి పుట్టిన రోజు వేడుకలు జరుగుతుండగా.. పార్టీ హాల్‌లోకి చొరబడిన దుండగులు అక్కడి వారిపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఉద్దేశపూర్వకంగానే దుండగులు కాల్పులకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మృతుల వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# యూకేలో భారత విద్యార్థి హత్య



యూకేలో భారత విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. యూకేలోని వోర్సెస్టర్‌లో నవంబర్ 25న హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసినట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తెలిపారు. ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. హరియాణాకు చెందిన విజయ్‌కుమార్ షియోరాన్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నత చదువుల కోసం యూకేకు వెళ్లినట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అంతకుముందు అతడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ ఉద్యోగం చేసేవాడని.. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి జనవరిలో బ్రిటన్‌కు వెళ్లినట్టు పేర్కొన్నారు. విజయ్‌కుమార్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి సహాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబసభ్యులు విదేశాంగ మంత్రిత్వ శాఖ, హరియాణా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలను సంప్రదించారు.

# పాక్‌కు ఫిన్లాండ్ స్ట్రోక్

## రాయబార కార్యాలయం మూసివేత



యూరోపియన్ దేశం ఫిన్లాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్‌లోని తమ రాయబార కార్యాలయాలను మూసేస్తున్నట్టు ప్రకటించింది. వ్యూహాత్మక కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఫిన్లాండ్ విదేశాంగ శాఖ ప్రకటనలో వెల్లడించింది. ఇస్లామాబాద్, కాబూల్, యాంగోన్‌లలోని తమ రాయబార కార్యాలయాలను మూసివేయాలని నిర్ణయించినట్టు ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి ప్రకటన విడుదల చేశారు. ఆయా దేశాలలో రాజకీయ పరిస్థితుల్లో మార్పులు, తమతో ఆయా దేశాల పరిమిత వాణిజ్య, ఆర్థిక సంబంధాలు, వ్యూహాత్మక కారణాల వలన రాయబార కార్యాలయాలు మూసివేయనున్నట్టు ఫిన్లాండ్ ప్రకటించింది. అలాగే మూడు దేశాల్లోని రాయబార కార్యాలయాలను మూసివేయడానికి సన్నాహాలను ఇప్పటికే ప్రారంభించినట్టు తెలిపింది. 2026లోగా మూసివేస్తామని వెల్లడించింది. మరోవైపు ఫిన్లాండ్ విదేశాంగ విధానం, భద్రతా విధానాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. అలాగే తమకు వ్యూహాత్మకంగా ముఖ్యమైన దేశాలపై దృష్టి పెడతామని ఫిన్లాండ్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎలినా వాల్టోనెన్ తెలిపారు. మరోవైపు 2012లోనూ ఫిన్లాండ్ ఇలాగే పాకిస్తాన్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. బడ్జెట్ పరిమితుల కారణంగా మూసివేసినప్పటికీ 2022లో మిషన్ తిరిగి ప్రారంభించారు. మరోవైపు 2023లో స్వీడన్ కూడా భద్రతా పరిస్థితిని కారణంగా చూపుతూ పాకిస్తాన్‌లోని తన రాయబార కార్యాలయాన్ని నిరవధికంగా మూసివేసింది.

# ఇదో మనుషుల వాషింగ్ మెషీన్

## - ఫ్యూచర్ హ్యూమన్ వాషర్‌కు జపాన్ ఆవిష్కరణ



క్రియేటివిటీ టెకికి కేరాఫ్ అడ్రెస్ అయిన జపాన్.. మరో వినూత్న ఆవిష్కరణను ప్రపంచానికి అందించనుంది. మనుషులను ఉతికే వాషింగ్ మెషీన్‌ను తయారు చేసి.. యావత్ మానవ జాతిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో తదుపరి తరం మానవ వాషింగ్ మెషీన్ అందరి దృష్టినీ ఆకర్షించింది. ఇప్పుడు ఈ హ్యూమన్ వాషింగ్ మెషీన్ వాణిజ్యపరంగా మార్కెట్‌లోకి విడుదలైంది. జపాన్‌కు చెందిన టెక్ కంపెనీ సైన్స్ అభివృద్ధి చేసిన ఈ క్యాప్సూల్‌లాంటి మెషీన్‌పై ప్రపంచం మోజు చూపిస్తోంది. సైన్స్ సంస్థ తయారు చేసిన హ్యూమన్ వాషింగ్ మెషీన్‌కు 'ఫ్యూచర్ హ్యూమన్ వాషర్' అని పేరు పెట్టారు. ఒసాకాలో జరిగిన 6 నెలల ఎక్స్‌పోలో ఈ ఫ్యూచర్ హ్యూమన్ వాషర్‌కు సంబంధించిన ప్రోటోటైప్‌ను ప్రదర్శించగా.. 2.7 కోట్ల మంది సందర్శకులను ఆకర్షించింది. ఈ వాషింగ్ మెషీన్‌లో ఉన్న పాడ్‌లో పడుకుని మూత మూసుకోవాల్సి ఉంటుంది. అయితే సాధారణంగా బట్టలు ఉతికే వాషింగ్ మెషీన్‌లాగానే ఉన్న ఈ ఫ్యూచర్ హ్యూమన్ వాషర్.. స్పిన్ లేకుండానే శరీరం శుభ్రం కావడం విశేషం. ఈ అత్యాధునిక హ్యూమన్ వాషింగ్ మెషీన్ కేవలం 15 నిమిషాల్లోనే మనుషులకు పూర్తిగా శుభ్రపడిన అనుభవాన్ని అందిస్తుంది. మొదట ఎవరైనా ఒకరు 2.3 మీటర్ల పొడవుగల ఈ క్యాప్సూల్‌లోకి వెళ్లి పడుకోవాల్సి ఉంటుంది. ఇక ఆటోమేటిక్ వాష్ ప్రారంభం కాగానే.. అందులోని మైక్రోబబుల్స్, సూక్ష్మ తుంపరల షవర్ ద్వారా శరీరాన్ని సున్నితంగా శుభ్రం చేస్తుంది. ఇక అందులో ఉన్న వ్యక్తి భద్రత కోసం ఇంటర్నల్ సెన్సార్లు.. వాషింగ్ సమయంలో ఆ వ్యక్తి ఆరోగ్య సంకేతాలను ట్రాక్ చేస్తాయి.

# కోహ్లి విరాట్ రూపం.. తొలి వన్డేలో భారత్ విజయం




- 350 లక్ష్యఛేదనలో పోరాడి ఓడిన దక్షిణాఫ్రికా
- కుల్‌దీప్‌కు 4, హర్షిత్ రాణాకు 3 వికెట్లు
- 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి టీమిండియా

టీమిండియా స్టార్ క్రికెటర్, కింగ్ విరాట్ కోహ్లి సూపర్ సెంచరీ సాయంతో భారీ స్కోరు చేసిన భారత్.. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 తో ఆధిక్యంలో నిలిచింది. 350 పరుగుల లక్ష్య ఛేదనలో చివరి వరకూ పోరాడిన దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 332 పరుగులకు ఆలవుట్ అయింది. మాథ్యూ బ్రిట్జ్‌కే (72), మార్కో యాన్సన్ (70), కార్బిన్ బాష్(67) కంగారు పెట్టినా.. గెలుపు భారత్ వశమైంది. హర్షిత్ రాణా వేసిన రెండో ఓవర్లో రికెల్టన్(0), డికాక్(0) వెనువెంటనే ఔటయ్యారు. ఆ తర్వాత మార్క్రమ్(7) ఐదో ఓవర్లో అర్షదీప్ బౌలింగ్‌లో కీపర్ రాహుల్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. అప్పటికే క్రీజులో ఉన్న మాథ్యూ.. డిజార్జి(39)తో కలిసి నాలుగో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం అందించాడు. 15వ ఓవర్లో డిజార్జి.. కుల్‌దీప్‌కు వికెట్ల ముందు దొరికిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన బ్రెవిస్ (37) 22వ ఓవర్లో హర్షిత్ వేసిన బంతిని సిక్స్ గా మలిచే క్రమంలో రుతురాజ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అతడి స్థానంలో వచ్చిన యాన్సన్ దూకుడుగా ఆడుతూ.. మాథ్యూకి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి 97 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, 34వ ఓవర్లో కుల్‌దీప్ వీరిద్దరిని ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన సుబ్రయెన్ 17 పరుగులకు ఔటయ్యాడు. చివర్లో బాష్ (67) పోరాడినా ఫలితం దక్కలేదు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4, హర్షిత్ రాణా 3, అర్షదీప్ 2, ప్రసిద్ధ కృష్ణ ఒక వికెట్ తీశారు.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా భారీ స్కోరు సాధించింది. విరాట్ కోహ్లి (120 బంతుల్లో 135)తో పాటు రోహిత్ శర్మ, కెప్టెన్ కేఎల్ రాహుల్ అర్ధశతకాలు చేశారు. దీంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 349 పరుగులు చేసింది. తద్వారా సౌతాఫ్రికాతో వన్డేల్లో రెండో అత్యధిక స్కోరును భారత్ నమోదు చేసింది. ఇంతకు ముందు 2010లో గ్వాలియర్ వేదికగా సౌతాఫ్రికాపై టీమిండియా మూడు వికెట్ల నష్టానికి 401 పరుగులు (401/3) చేసింది.

భారత ఓపెనర్లలో యశస్వి జైస్వాల్ (18) నిరాశ పరచగా.. రోహిత్ శర్మ దంచికొట్టాడు. మెరుపు అర్ధ శతకం (51 బంతుల్లో 57, 5 ఫోర్లు, 3 సిక్సులు) సాధించాడు. జైశ్వాల్ అవుటయ్యాక వన్ డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లి .. ఆది నుంచే దూకుడుగా ఆడాడు. రోహిత్, కోహ్లి ఇద్దరూ నువ్వానేనా అన్నట్లు పరుగులు రాబట్టడంలో పోటీ పడ్డారు. ఈ క్రమంలో 57 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రోహిత్ శర్మ ఔట్ అయ్యాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 134 పరుగులు జోడించారు. రోహిత్ అవుటైన తర్వాత కూడా విరాట్ నిలకడగా ఆడి సెంచరీ సాధించాడు. 120 బంతుల్లో 7 సిక్సులు, 11 ఫోర్లుతో 135 పరుగులు చేశాడు. తద్వారా అంతర్జాతీయ కెరీర్లో మొత్తమ్మీద 83వ శతకం, వన్డేల్లో 52వ సెంచరీ నమోదు చేశాడు. అలాగే అతడు దాదాపు రెండేళ్ల తర్వాత చేసిన సెంచరీ ఇది. విరాట్ ఇంతకు ముందు చివరిసారిగా 15 నవంబర్ 2023లో వన్డే వరల్డ్‌కప్ టోర్నీలో ఆస్ట్రేలియా మీద 117 పరుగులు చేశాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్ (56 బంతుల్లో 60, 2 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి ఐదో వికెట్‌కు 76 పరుగులు జోడించిన కోహ్లి.. నంద్రీ బర్గర్ బౌలింగ్‌లో రికెల్టన్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. మిగిలిన వారిలో ఆల్రౌండర్ రవీంద్ర జడేజా (20 బంతుల్లో 32) వేగంగా ఆడగా.. రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13), అర్షదీప్ సింగ్ (0) విఫలమయ్యారు.

సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్, నంద్రీ బర్గర్, కార్బిన్ బాష్, ఒట్నీల్ బార్ట్మన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

## వన్డే రారాజు.. రికార్డుల కింగ్

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లి సరికొత్త చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకున్నాడు.. సౌతాఫ్రికాతో తొలి వన్డే సందర్భంగా సెంచరీతో చెలరేగిన కింగ్ కోహ్లి... యాభై ఓవర్ల ఫార్మాట్లో పలు ప్రపంచ రికార్డులు సృష్టించాడు. తొలి వన్డేలో శతక్కొట్టిన విరాట్ కోహ్లి అంతర్జాతీయ క్రికెట్లో 83వ సెంచరీని నమోదు చేశాడు. వన్డేల్లో కోహ్లికి ఇది 52వ శతకం. ఈ నేపథ్యంలో యాభై ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక శతకాల వీరుడిగా తన రికార్డును తానే సవరించాడు కోహ్లి. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చిన కోహ్లి . తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయి పూర్తిగా నిరాశపరిచాడు. అయితే మూడో వన్డేలో మాత్రం 'వింటేజ్ కింగ్'ను గుర్తుచేశాడు. మొత్తంగా 81 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్ల సాయంతో 74 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక స్వదేశంలో సౌతాఫ్రికాతో తొలి వన్డేలోనూ కోహ్లి ఇదే ఫామ్‌ను కొనసాగించాడు. సింగిల్ ఫార్మాట్‌లో అత్యధిక శతకాల వీరుడిగా ఉన్న టీమిండియా బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. సచిన్ టెస్టుల్లో 51 సెంచరీలు చేయగా.. కోహ్లి వన్డేల్లో 52వ సారి వంద పరుగుల మార్కు పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఒకే ఫార్మాట్లో అత్యధిక శతకాలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. అంతేకాదు వన్డేల్లో భారత్‌లో ఒకే వేదికపై అతి తక్కువ ఇన్నింగ్స్ లోనే మూడు సెంచరీలు చేసిన బ్యాటర్‌గా కోహ్లి నిలిచాడు. కోహ్లి రాంచిలో ఐదు ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు చేయగా.. సచిన్ వడోదరలో ఏడు ఇన్నింగ్స్ లో మూడుసార్లు సెంచరీ మార్కు దాటాడు. అదే విధంగా.. సౌతాఫ్రికాపై వన్డేల్లో అత్యధిక సెంచరీ సాధించిన క్రికెటర్‌గా కోహ్లి నిలిచాడు. ప్రొటీస్ జట్టుపై కోహ్లికి ఇది ఆరో శతకం. అంతకు ముందు ఈ రికార్డు సచిన్ టెండుల్కర్, డేవిడ్ వార్నర్ పేరిట ఉండేది. వీరిద్దరు సౌతాఫ్రికాపై చెరో ఐదు శతకాలు బాదారు.

**7,000 సెంచరీ**

అంతర్జాతీయ పురుషుల క్రికెట్లో కోహ్లి తాజాగా సాధించిన 83వ సెంచరీ (టెస్టుల్లో 30, వన్డేల్లో 52, టీ20లలో ఒకటి)కి చరిత్ర పుటల్లో ప్రత్యేక స్థానం దక్కనుంది. కోహ్లి సెంచరీ చేయడంతో పురుషుల క్రికెట్లో వ్యక్తిగత శతకాల సంఖ్య 7000కు చేరింది. దీంతో ఇంటర్నేషనల్ క్రికెట్లో ఓవరాల్‌గా 7000వ సెంచరీ కోహ్లి పేరిట నమోదయింది.

## అత్యధిక సిక్సర్ల వీరుడు రోహిత్



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ వన్డేల్లో అత్యధిక సిక్సుల వీరుడిగా నిలిచాడు. రాంచిలో దక్షిణాఫ్రికా, టీమిండియా మధ్య జరిగిన తొలి వన్డే మ్యాచ్ దీనికి వేదికైంది. ప్రెనెలన్ సుబ్రాయెన్ బౌలింగ్‌లో (14 ఓవర్ తొలి రెండు బంతులకు) రోహిత్ రెండు వరుస సిక్స్ లు బాదాడు. ఈ మ్యాచ్ ముందు వరకు రోహిత్ శర్మ ఖాతాలో వన్డేల్లో 340 సిక్సులున్నాయి. ప్రేనెలన్ సుబ్రాయెన్ బౌలింగ్‌లో కొట్టిన రెండు వరుస సిక్సులతో రోహిత్ శర్మ.. పాకిస్థాన్ బ్యాటర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న అత్యధిక సిక్సల (351) రికార్డును సమం చేశాడు. అనంతరం మార్కో యాన్సన్ బౌలింగ్లో (19.4) బౌలింగ్‌లో అద్భుతమైన సిక్స్ కొట్టి వన్డేల్లో అత్యధిక సిక్స్ ల (352) వీరుడిగా రోహిత్ నిలిచాడు. షహిద్ అఫ్రిదీ, క్రిస్ గేల్, సనత్ జయసూర్య, ఎంఎస్ ధోనీ వంటి హేమా హేమీలను వెనక్కి నెట్టి ఈ జాబితాలో అగ్రస్థానానికి చేరాడు.

**అత్యధిక సిక్సులు కొట్టిన వీరులు వీరే..**

1 రోహిత్ శర్మ(భారత్)- 352 సిక్సులు
2. షాహిద్ అఫ్రిది(పాకిస్తాన్)- 351 సిక్సులు
3. క్రిస్ గేల్(వెస్టిండీస్)-331 సిక్సులు
4. సనత్ జయసూర్య(శ్రీలంక)- 270 సిక్సులు
5. ఎంఎస్ ధోనీ(భారత్)- 229 సిక్సులు

## టెస్టుల్లోకి తిరిగి రండి

**- కోహ్లిని కోరనున్న బీసీసీఐ**

టెస్టు ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బీసీసీఐ) కోరే అవకాశం ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ విషయాన్ని 'క్రిక్‌బజ్' వెల్లడించింది. టెస్టు ఫార్మాట్‌లో జట్టును బ్యాలెన్స్ చేయడానికి చేపట్టిన యత్నాల్లో భాగంగా విరాట్ సహా ఇటీవల రిటైర్మెంట్ తీసుకొన్న ఆటగాళ్లు తమ నిర్ణయాల్ని పునః పరిశీలించాలని కోరే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. బీసీసీఐ కోరితే.. తన నిర్ణయాన్ని మార్చుకునేందుకు ఓ ఆటగాడు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఇటీవల దక్షిణాఫ్రికా చేతిలో 2-0తో భారత్ వైట్ వాష్ కావడంతో జట్టు ఎంపికపై తీవ్ర విమర్శలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో కోచ్ గంభీర్ నేతృత్వంలో జట్టులో మార్పులు సజావుగా జరగడం లేదని.. మితిమీరిన ప్రయోగాలు చేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. కోహ్లి, రోహిత్, అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత జట్టు పూర్తిగా లయ తప్పినట్లు అర్థమవుతోంది. ఇక దీనికి తోడు టెస్టు స్పెషలిస్టులైన పుజారా విశ్రాంతి ప్రకటించగా.. రహానే కూడా జట్టుకు దూరంగానే ఉంటున్న విషయం తెలిసిందే.

చైతన్య రథం
సినిమా
సోమవారం 1 డిసెంబర్ 2025


# సర్‌ప్రైజ్‌లు ఖాయమట

'మన శంకర వరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు సీనియర్ హీరో చిరంజీవి. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న సినిమా గురించి ఒక ఈవెంట్లో మాట్లాడుతూ.. 'మన శంకర వరప్రసాద్ గారు' అందరినీ సర్ప్రైజ్ చేయడం ఖాయం అన్నారు. "గత సంక్రాంతికంటే ఈసారి డబుల్ బొనాంజ ఉంటుంది. చిరంజీవిని మనం ఎప్పటి నుంచో చూడాలనుకుంటున్న పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు ఎంతో నచ్చిన జానర్. ఆయన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటించి 20 ఏళ్లు దాటింది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఆయన ఈ జానర్‌తో రానున్నారు. గతంలో ఇలాంటి కథల్లో ఆయన ప్రేక్షకుల ముందుకొచ్చి ఎన్ని బ్లాక్‌బస్టర్లు అందుకున్నారో తెలిసిందే. ఈ సినిమాతో చిరంజీవి అందరినీ సర్‌ప్రైజ్ చేయనున్నారు. ఇప్పటికే 'మీసాల పిల్ల'



సూపర్ హిట్ అయింది. త్వరలోనే ఇంకో సాంగ్ విడుదల చేయనున్నాం. షూటింగ్ పూర్తవ్వగానే ప్రచారాన్ని ప్రారంభిస్తాం. ప్రేక్షకుల ఆదరణతోనే ప్రతి సంక్రాంతికి ఒక సినిమాతో పలకరిస్తా" అని అనిల్ రావిపూడి చెప్పారు. ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్ గారు' షూటింగ్ దశలో ఉంది. అనిల్ మార్క్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న సినిమాలో నయనతార హీరోయిన్. ప్రముఖ నటుడు వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేయనున్నారు. దీంతో అందరిలో ఆసక్తి నెలకొంది.

## బాలయ్య ప్లేస్‌లోకి సేతుపతి?



ముత్తువేల్ పాండియన్ పాత్రలో మరోసారి రజనీకాంత్ సందడి చేయనున్న విషయం తెలిసిందే. 'జైలర్' ఆ పాత్రతోనే ఆయన సందడి చేసి ఘన విజయాన్ని అందుకున్నారు. దీనికి కొనసాగింపుగా ప్రస్తుతం 'జైలర్–2' రూపుదిద్దుకుంటోంది. ఇప్పుడీ సీక్వెల్‌కు సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ప్రచారంలో ఉంది. 'జైలర్'లో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. దీని సీక్వెల్లో బాలకృష్ణ కనిపించనున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పుడు బాలయ్య స్థానంలో మరో హీరో కనిపించనున్నట్టు టాక్ వినిపిస్తోంది. కోలీవుడ్ హీరో విజయ్ సేతుపతి 'జైలర్ 2'లో కనిపించనున్నారట. అధికారిక ప్రకటన వెలువడలేదు కానీ, వార్త మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్టు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. దీంతో దీని సీక్వెల్లో ఈ అగ్రకథానాయకుడు కనిపిస్తారని అందరూ అనుకున్నారు. కానీ, ఇప్పుడు తెరపైకి విజయ్ సేతుపతి పేరు రావడం గమనార్హం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## దూరమైన మిత్రుడి ఐడియాను పెద్ద హీరోతో చేయాలనుంది



ప్రముఖ దర్శకుడు సుకుమార్ వద్ద తనతోపాటు కలిసి పని చేసిన విక్రమ్ ఇచ్చిన ఐడియాతో ఓ పెద్ద హీరోతో సినిమా చేయాలనుందని బుచ్చిబాబు తెలిపారు. కొంత కాలం క్రితం చనిపోయిన తన స్నేహితుడి గుర్తుగా ఏదైనా చేయాలని ఉందన్నారు. విక్రమ్ చెప్పిన మరో అంశంతోనే కొత్త సినిమా 'సకుటుంబానాం' తెరకెక్కిందని, ఆ మూవీ డైరెక్టర్ ఉదయ్.. విక్రమ్ స్నేహితుడని చెప్పారు. ఆ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో బుచ్చిబాబు మాట్లాడారు. "నేను, విక్రమ్, శ్రీను స్నేహితులం. 'నాన్నకు ప్రేమతో', 'రంగస్థలం' చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్లుగా చేశాం. విక్రమ్ మిత్రుడు ఉదయ్. విక్రమ్ ఇచ్చిన ఐడియాతోనే 'సహకుటుంబానాం' రూపొందించానని ఉదయ్ చెప్పాడు. అది వినగానే ఎమోషనల్ అయ్యా. కొన్నాళ్ల క్రితం నేను, సుకుమార్ ఓసారి బ్యాంకాక్‌కు వెళుతున్న సమయంలో.. విక్రమ్ నాకు ఓ ఐడియా చెప్పాడు. దాని ఆధారంగా నేను కథ రాశా. ఓ పెద్ద హీరోతో సినిమా తెరకెక్కించాలని ఉంది" అని తెలిపారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు ప్రస్తుతం 'పెద్ది' తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. గ్రామీణ నేపథ్యంతో స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్. హైదరాబాద్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ హీరో విక్కీకౌశల్ తండ్రి ప్రముఖ స్టంట్ డైరెక్టర్ శామ్ కౌశల్ ఆధ్వర్యంలో రూపొందుతుండటం విశేషం. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది. ఉదయ్ దర్శకత్వంలో రామ్‌కిరణ్, మేఘా ఆకాశ్ జంటగా నటించిన 'సహకుటుంబానాం' డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బంధు మిత్రులకు అభినందనలతో..



టాలీవుడ్‌లో జీరో కాంట్రవర్సీతో కెరీర్‌ను లాగిస్తోన్న సీనియర్ హీరో ఎవరైనా ఉన్నారంటే అది విక్టరీ వెంకటేష్. ఈ ఏడాదిలో తెలుగు సినిమాకి బిగ్గెస్ట్ హిట్ ఇచ్చి.. ఫ్యామిలీ ఆడియెన్స్‌కు తనని మించిన హీరో లేరని రుజువు చేసుకున్నారు. అలాంటి హీరోకి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తోడైతే ఎలా ఉంటుందో ఇంకొన్నాళ్లలో చూపించనున్నారు. దర్శకత్వం వహించకపోయినప్పటికీ వెంకీమామ సినిమాలకి త్రివిక్రమ్ వర్క్‌చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఫైనల్‌గా త్రివిక్రమ్ వెంకీ మామని దర్శకత్వం వహిస్తున్నారు. మరి ఫైనల్‌గా ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమాకి క్లీన్ ఫ్యామిలీ టైటిల్‌ని లాక్ చేసినట్టు వినిపిస్తుంది. ఈ బజ్ ప్రకారం త్రివిక్రమ్ 'బంధుమిత్రులకి అభినందనలతో' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారట. దీనితో కేవలం టైటిల్‌తో తెలుగు ఫ్యామిలీ ఆడియెన్స్‌ని తమ సినిమావైపు తిరిగి చూసేలా చేసారని చెప్పవచ్చు. ఇక దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.

## రణ్వీర్‌పై కన్నడిగులు గుస్సా



'కాంతారా' క్లాసిక్‌పై సెటైరిక్ వ్యాఖ్యలు చేసిన రణ్వీర్ సింగ్‌పై కన్నడిగులు భగ్గుమంటున్నారు. సినీ ఇండస్ట్రీలో 'కాంతారా' సినిమాలు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ చిత్రాల్లో పంజురీ దేవతపై తెరకెక్కించిన కొన్ని సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. తాజాగా బాలీవుడ్ హీరో రణ్వీర్‌సింగ్ ఆ సన్నివేశాలపై చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకల్లో రణ్వీర్ సింగ్ కాంతార గురించి మాట్లాడారు. ఇప్పుడదే కన్నడిగుల ఆగ్రహానికి కారణమైంది. రిషబ్ శెట్టి అద్భుతంగా నటించారన్న రణ్వీర్.. 'హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు సన్నివేశాలు చాలా బాగున్నాయి' అని వ్యాఖ్యానించారు. అలాగే స్టేజ్‌పై కాంతారలో ఎంతో వైరలైన 'ఓ..' అనే శబ్దాన్ని చేసి చూపారు. ఆయన కామెడీగా చేయడంతో కన్నడిగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రణ్వీర్ క్షమాపణలు చెప్పాలంటూ పోస్టులు పెడుతున్నారు. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో 'కాంతర' కాంతార చాప్టర్ 1'లు రూపొందాయి. రెండూ భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. 'కాంతర'లో తన అద్భుతమైన నటనకుగాను రిషబ్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును కూడా అందుకున్న విషయం తెలిసిందే.

## ది గర్ల్ ఫ్రెండ్.. స్ట్రీమింగ్‌కు రెడీ



ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఆదరణ సొంతం చేసుకుంది 'ది గర్ల్ ఫ్రెండ్. రష్మిక ప్రధానపాత్రలో నటించిన ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకొచ్చిన చిత్రంలో భూమాగా తన పాత్రతో రష్మిక అందరినీ ఆకట్టుకున్నారు. ఇప్పుడీ 'ది గర్ల్ ఫ్రెండ్' ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా డిసెంబర్ 5నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్టు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కథేంటంటే..: భూమాదేవి అలియాస్ భూమా (రష్మిక మందన్న), విక్రమ్ (దీక్షిత్ శెట్టి) పీజీ విద్యార్థులు. ఒకే కళాశాలలో వేర్వేరు కోర్సుల్లో చేరుతారు. తొలి పరిచయంలోనే ఒకరికొకరు నచ్చేస్తారు. ఆ వెంటనే గర్ల్‌ఫ్రెండ్, బాయ్‌ఫ్రెండ్ అయిపోతారు. విక్రమ్‌ని దుర్గ (అను ఇమ్మానుయేల్) కూడా ఇష్టపడుతుంది. కానీ, విక్రమ్ మాత్రం భూమా తనని అమ్మలా చూసుకునే అమ్మాయని ఆమెనే ప్రేమిస్తాడు. ఆ మాటే విక్రమ్‌పైన భూమాకి మరింత ప్రేమని పెంచుతుంది. అలా చదువుకుంటూనే ప్రేమ ప్రయాణం చేసిన ఆ ఇద్దరూ పరస్పరం మరింత లోతుగా తెలుసుకున్నప్పుడు ఎలాంటి సంఘర్షణ ఏర్పడింది? ఆ ప్రయాణానికి ఒక విరామం కావాలని భూమా ఎందుకు అడగాల్సి వచ్చింది? అసలు ఈ ఇద్దరి మధ్య ప్రేమబంధం నిలిచిందా? లేదా? అన్నదే కథ.

## కన్నడ కమెడియన్ అస్తమయం



గత నాలుగు దశాబ్దాలకుపైగా 350 చలన చిత్రాల్లో నటించిన ప్రముఖ కన్నడ హాస్య నటుడు ఉమేశ్ (80) ఆదివారం ఉదయం ఆసుపత్రిలో చివరిశ్వాస విడిచారు. ఉమేశ్ మృతిపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్ సిద్దరామయ్య, కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. బాల నటుడిగా రంగస్థలంపై ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన ఉమేశ్.. 1960లో 'మక్కల రాజ్య'తో కన్నడ చిత్రసీమకు పరిచయమయ్యారు. 1976లో వచ్చిన 'కథా సంగమ' విజయాన్ని అందించింది. అక్కడనుంచి వెనుదిరిగి చూడలేదు. బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్‌గా అదే సినిమాగానూ కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డు వరించింది. 'గురు శిష్యారు', 'అపూర్వ సంగమ' తదితర చిత్రాల్లో విభిన్న పాత్రలతో కన్నడ ప్రేక్షకులను అలరించారు. రాజ్‌కుమార్, విష్ణువర్ధన్, అంబరీశ్, శివాజీ గణేశన్, రజనీకాంత్ తదితర ప్రముఖులతో కలిసి నటించారు. ఆయన ఆఖరి చిత్రం 'డేర్ డెవిల్ ముస్తఫా' (2023).